తరంగాలు
రిపోర్టర్లు కావలెను
అతి తక్కువ కాలంలో తెలుగు రాష్ట్రాల్లో అత్యంత ప్రజాదరణ పొందుతున్న 'తరంగాలు' జాతీయ దినపత్రిక నందు పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని అన్ని జిల్లాలోని అన్ని మండలాల నుండి రిపోర్టర్లు కావలెను.
సంప్రదించండి...
94949 23460

ఎడిటర్ : గడ్డం నాగరాజు
RNI . TELTEL / 2022 / 83463
జాతీయ దిన పత్రిక
# తరంగాలు
Tharangalu Daily News Paper
ప్రతి అక్షరం.... సామాన్యుడి అస్త్రం...

హైదరాబాద్
గురువారం
11 ఏప్రిల్ 2024
సంపుటి : 01
సంచిక : 313
పేజీలు : 8
వెల రూ.5.00

Epaper : WWW.tharangalu.comEpa
Published From: Hyderabad,Circulated: Hyderabad,Nalgonda,Khammam,Rangareddy,sangareddy,Warangal,Kurnool,Kadapa,Amaravathi,Krishna

# రాముడికి మొక్కుదాం బిజెపిని తొక్కుదాం



- ఫోన్ ట్యాపింగ్ కాదు..మంచినీళ్లపై దృష్టి పెట్టండి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- కాంగ్రెస్‌ను పడగొట్టే ఖర్మ మాకు లేదు

తరంగాలు-హైదరాబాద్,

రాముడు మాకు కూడా దేవుడే. రాముడికి మొక్కుదాం.. ఓటుతో ఎన్నికల్లో బీజేపీనీ తొక్కుదాం అంటూ కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఘట్‌కేసర్ బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొన్నారు. రేవంత్ రెడ్డి ఐదేళ్లు ముఖ్యమంత్రిగా ఉండాలని కోరుకుంటున్నానన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వాన్ని పడగొట్టాల్సిన ఖర్మ మాకు లేదు అన్నారు కేటీఆర్. ఫోన్ ట్యాపింగ్ మీద పెట్టిన శ్రద్ధ.. మంచినీళ్ల మీద పెట్టమని హితవు పలికారు. రైతు బంధు, దళిత బంధు, రంజాన్

-మిగతా 2 లో



## వందరోజుల్లో రెండువందల మంది ఆత్మహత్యలు

- రైతుల సమస్యలపై ఇదేనా కాంగ్రెస్ తీరు
- కెసిఆర్ పరామర్శిస్తే ఎద్దేవా చేస్తారా
- ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విమర్శలా
- మెదక్ ఎంపి స్థానం ఎప్పటికే బిఆర్ఎస్‌దే
- ప్రచారంలో బిఆర్ఎస్ ఎమ్మెలయే హరీష్ రావు

తరంగాలు-సంగారెడ్డి,

వందరోజుల పాలనలో రెండువందల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారని .ఇదేనా రైతుల సంఓఏమం కోరే పాలన అంటూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ నేత మాజీ మంత్రి హరీష్ రావు విమర్శలు చేశారు. రైతుల వద్దకు కేసీఆర్ పోయి పరామర్శిస్తే తట్టుకోలేక.. రేవంత్ రెడ్డి నోటి కొచ్చినట్టు మాట్లాడుతున్నారని విమర్శించారు. రేవంత్ రెడ్డి భాష జుగుప్సా కరంగా ఉందని, రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి ఈ విధంగా మాట్లాడడం సరికాదన్నారు. బుధవారం, పఠాన్ చెరు మండలం, రుద్రారంలోని, సిద్ది గణపతి దేవాలయ, ఆవరణలో

-మిగతా 2 లో



## లాస్య నందిత సోదరికే కంటోన్మెంట్ టిక్కెట్

నివేదిత పేరును ఖరారు చేసిన కెసిఆర్

తరంగాలు-హైదరాబాద్,

కంటోన్మెంట్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సాయన్న మరో తనయ నివేదిత పేరును పార్టీ అధినేత కేసీఆర్ ఖరారు చేశారు. పార్టీ ముఖ్యులు, స్థానిక నేతలతో చర్చించిన అనంతరం దివంగత ఎమ్మెల్యే సాయన్న కూతురు నివేదితను అభ్యర్థిగా ప్రకటించినట్లుగా బీఆర్ఎస్

-మిగతా 2 లో

# చంద్రబాబుకు ఓటేస్తే పథకాలన్ని మాయం

- అధికారంలోకి రాగానే నయవంచన
- జిత్తులమారి పార్టీలను తిప్పికొట్టాలి
- గాడిదను గుర్రంగా నమ్మించే కుయుక్తులు
- చంద్రముఖిగా వచ్చి రక్తం పీలుస్తాడు
- వలంటీర్లను వద్దంటూనే పదివేలు ఇస్తాడట
- నా పాలన బాగుందనడానికి ఇదే నిదర్శనం
- మంచి జరగాలంటే మీ బిడ్డకే ఓటేయాలి
- పల్నాడు ప్రచారంలో సిఎం జగన్ పిలుపు




తరంగాలు-పల్నాడు,

జిత్తులమారి పార్టీలు మోసాలు, కుట్రలు చేస్తున్నాయంటూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మండిపడ్డారు. జిత్తులమారి చంద్రబాబు కుట్రలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. 'మేమంతా సిద్ధం' బస్సు యాత్రలో భాగంగా 12వ రోజు బుధవారం సాయంత్రం పల్నాడు జిల్లా పిడుగురాళ్ల అయ్యప్పనగర్ బైపాస్ వద్ద నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ మనం సిద్ధం సిద్ధం.. అంటే.. వారికి యుద్ధంగా ప్రతిధ్వనిస్తోందన్నారు. ఈ ఎన్నికలు జగన్‌కు, చంద్రబాబుకు

-మిగతా 2 లో



## రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన సిఎం రేవంత్

తరంగాలు-హైదరాబాద్,

రంజాన్ సందర్భంగా రాష్ట్రంలోని ముస్లిం సోదరులందరికీ సీఎం రేవంత్ రెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈద్ ఉల్ ఫితర్ వేడుకలను రాష్ట్రంలోని ముస్లింలందరూ ఆనందంగా జరుపుకొని అల్లా దీవెనలను అందుకోవాలని ఆకాంక్షించారు. నెల రోజుల కఠిన ఉపవాస దీక్షల అనంతరం జరుపుకునే రంజాన్ పండుగను ముస్లింలు తమ కుటుంబ సభ్యులు, బంధు

-మిగతా 2 లో



## కాంగ్రెస్‌లో గ్రూపులే రేవంత్‌కు చిక్కులు

సొంత గ్రూపు ప్రయత్నాల్లో సిఎం రేవంత్
బిజెపి నేత మహేశ్వర్ రెడ్డి వ్యాఖ్యలు

హైదరాబాద్,
కాంగ్రెస్ పార్టీలో రేవంత్‌రెడ్డికి కంఫర్ట్‌గా లేదని.. ఆయన సొంత దుకాణం కోసం ప్రయత్నాలు చేస్తున్నారని బీజేపీ ఎల్పీ నేత మహేశ్వర్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆయన మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబ్‌నగర్‌లో కాంగ్రెస్‌ని ఓడించే

-మిగతా 2 లో



## వైసిపి పాలనలో అవినీతి రాజ్యం

- కారుమూరి అడ్డూ అదుపులేని దోపిడీ
- దోచుకున్న సొమ్ముతో హైదరాబాద్‌లో పరిశ్రమలు
- తణుకు ప్రచారంలో జనసేనాని పవన్ కళ్యాణ్ విమర్శలు

తరంగాలు-తణుకు,

వైసీపీ పాలనలో తణుకు అవినీతి నేలగా మారిపోయిందని జనసేన అధినేత పవన్ కల్యాణ్ ఘాటు విమర్శలు చేశారు. స్థానిక మంత్రి కారుమూరి నాగేశ్వరరావు దోపిడీకి అడ్డూ అదుపు లేకుండా పోయిందని విమర్శించారు. అవినీతి సొమ్మును మంత్రి హైదరాబాద్ తరలించాడని,బాలానగర్‌లో ఫ్యాక్టరీలు

-మిగతా 4 లో

## కలెక్టర్లతో వేసివి నీటి ఎద్దడిపై సిఎస్ సమీక్ష

- నిరంతరాయంగా ఇదే పద్ధతిని కొనసాగించాలి
- కలెక్టర్లతో వేసివి నీటి ఎద్దడిపై సిఎస్ సమీక్ష

తరంగాలు-హైదరాబాద్,

రాష్ట్రంలో తాగునీటి పరిస్థితి, వరిధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు, పాఠశాలల్లో అత్యవసర నిర్వహణ పనులు, వడదెబ్బ నివారణ చర్యల పై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి ఈరోజు జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. రాష్ట్రంలో తాగునీటి పరిస్థితిని నిశితంగా పరిశీలించి, నిరంతరాయంగా నీటి సరఫరా జరిగేలా అద్భుతమైన టీమ్ వర్క్ చేసినందుకు జిల్లా కలెక్టర్లను ఆమె అభినందించారు. వేసవిలో నీటి ఎద్దడి నివారణకు కలెక్టర్ల వద్ద తగినన్ని నిధులు అందుబాటులో ఉంచామని ఆమె అన్నారు. వర్షాకాలం ప్రారంభమయ్యే వరకు ఇదే విధమైన

-మిగతా 2 లో





## భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

నేతలకు దిశానిర్దేశం చేసిన సిఎం రేవంత్

తరంగాలు-హైదరాబాద్,
భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ ముఖ్యనేతల సమావేశం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి నివాసంలో జరగగా సిఎం రేవంత్ తదితరులు పాలొగన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డి విజయం కోసం చేపట్టాల్సిన కార్యాచరణ,

-మిగతా 2 లో

# రాముడికి మొక్కుదాం..
## బిజెపిని తొక్కుదాం

(మొదటి తరువాయి)

తోఫా, క్రిస్మస్ గిఫ్ట్, బతుకమ్మ చీరలు సహ అన్ని రద్దు చేశారని విమర్శించారు. రాహుల్ భారత్ జోడో యాత్ర అని దేశమంతా తిరుగుతుంటే రేవంత్ రెడ్డి ప్రధాని మోదీ నా పెద్దన్న అంటారని ఎద్దేవా చేశారు. లిక్కర్ స్కామ్ జరగలేదని రాహుల్ అంటే లేదు లిక్కర్ స్కామ్ జరిగిందని రేవంత్ అంటున్నారని చెప్పారు. కాంగ్రెస్?లో రాహుల్, రేవంత్ రెండు నాలుకలు అని విమర్శించారు.ఖచ్చితంగా రేవంత్ రెడ్డి కేసులు తప్పించుకోవడం కోసం బీజేపీలో చేరుతారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఒక్క సీటు కూడా రాదన్న రేవంత్ రెడ్డి తాను విసిరిన ఛాలెంజ్ పట్ల సప్పుడు చేయలేదన్నారు. ఈటలకు ఓటు వేసినా ఇక్కడ ఉండరు.. హుజురాబాద్ వెళ్ళిపోతారని విమర్శనాస్త్రాలు సంధించారు. బీఆర్ఎస్ తరఫున బరిలో నిలిచిన లోకల్ అభ్యర్థి రాగిడిని గెలిపించాలని కోరారు. రాముడిని మొక్కుదాం.. బీజేపీని తొక్కుదాం.. అంటూ నినాదాలు చేశారు. రాముడి పేరు చెప్పుకుని రాజకీయం చేసే బీజేపీని ఓడించాలని పిలుపునిచ్చారు. సీఎం రేవంత్, ప్రధాని మోదీ ఇద్దరూ కలిసి తెలంగాణను ఆగం చేయాలని చూస్తున్నారని ఆరోపించారు.

# లాస్య నందిత సోదరికే
## కంటోన్మెంట్ టిక్కెట్



(మొదటి తరువాయి)

పార్టీ అధికారిక ప్రకటన చేసింది.ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించిన కంటోన్మెంట్ నియోజకవర్గ ఎమ్మెల్యే లాస్య నందిత మరణంతో ఆ స్థానంలో ఉప ఎన్నిక వచ్చిన సంగతి తెలిసిందే. కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే జి.సాయన్న కుమార్తె నివేదిత. 2023 ఫిబ్రవరిలో సాయన్న కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సికింద్రాబాద్‌లోని యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించారు. 2023 నవంబరులో జరిగిన తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో సాయన్న కుమార్తె లాస్య నందితకు కేసీఆర్ టికెట్ ఇచ్చారు. ఆ ఎన్నికల్లో లాస్య నందిత విజయం సాధించారు. కానీ, ఎన్నికల ఫలితాలు విడుదలైన మూడు నెలల వ్యవధిలోనే లాస్య నందిత ఓఆర్ఆర్ పై జరిగిన రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయారు.

# రంజాన్ శుభాకాంక్షలు
## తెలిపిన సిఎం రేవంత్

(మొదటి తరువాయి)

మిత్రులందరితో ఇంటిల్లిపాది సంతోషంగా జరుపుకోవాలని పిలుపునిచ్చారు. అన్ని సేవలకు మించి మానవ సేవ అత్యున్నతమైనదని చాటి చెప్పే రంజాన్ పండుగ లౌకిక వాదానికి, మత సామరస్యానికి ప్రతీకగా నిలుస్తుందన్నారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ ఉద్భవించిన రంజాన్ మాసంలో ముస్లింలు అనుసరించే కఠోర ఉపవాస దీక్షలు, క్రమశిక్షణతో నిర్వహించే ప్రార్థనలు, జకాత్, ఫిత్రా పేరుతో పేదలకు చేసే దాన ధర్మాలు మానవాళికి ఆదర్శంగా నిలుస్తాయన్నారు.

# కలెక్టర్లతో వేసవి నీటి
## ఎద్దడిపై సిఎస్ సమీక్ష

(మొదటి తరువాయి)



నిఘా కొనసాగించాలని, ప్రతిరోజూ పరిస్థితిని పర్యవేక్షించాలని ఆమె కలెక్టర్లను కోరారు. ప్రతి ఇంటికి సరిపడా నీటి సరఫరా ఉండేలా మొదటి ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తాగునీటి పరిస్థితిని పర్యవేక్షించేందుకు నియమించిన ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి నీటి సరఫరాలో జరుగుతున్న అంతరాయాల వివరాలను నేరుగా ప్రజల నుండి అడిగి తెలుసుకోవాలని ఆమె సూచించారు. రాష్ట్ర వ్యాప్తంగా వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించినట్లు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి తెలిపారు. ఈ కేంద్రాల్లో తాగునీరు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ధాన్యం శుభ్రపరిచే యంత్రాలు, టార్పాలిన్లు ఏర్పాటు చేశామన్నారు. పాఠశాలల్లో అత్యవసరంగా చేపట్టాల్సిన మరమ్మత్తు పనులపై ఆమె ప్రస్తావిస్తూ. నిధులు కూడా విడుదలయ్యాయని, పనులు ప్రారంభించేందుకు ఎన్నికల సంఘం నుంచి అవసరమైన అనుమతులు కూడా రావడంతో పనులు వేగవంతం చేయాలని కలెక్టర్లను ఆదేశించారు. రాష్ట్రంలో నెలకొన్న వేడిగాలులపై జిల్లా టాస్క్‌ఫోర్స్ కమిటీలను ఏర్పాటు చేసి కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, మెడికల్ ఆఫీసర్లు, సూపర్వైజరీ సిబ్బందికి అవగాహన కల్పించామన్నారు. ఆరోగ్య సదుపాయాలను పెంచడంతోపాటు వేడిగాలుల ఎక్కవ గా ఉన్న సమయంలో చేయకూడని పనులు, తీసుకోవాల్సిన జాగ్రత్తల పై ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నామన్నారు. ÷ఖడియో కాన్ఫరెన్స్ లో ప్రిన్సిపల్ సెక్రటరీ పీఆర్ అండ్ ఆర్డీ సందీప్ కుమార్ సుల్తానియా, విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బీ వెంకటేశం, సీడీఎంఏ దివ్య, జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్, సుదర్శన్ రెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

# వందరోజుల్లో రెండువందల మంది ఆత్మహత్యలు

(మొదటి తరువాయి)

బీఆర్ఎస్ మెదక్ లోక్ సభ ఎన్నికల ప్రచార రథాలను హరీష్ రావు, ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా హరీష్ రావు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ మార్పు కావాలని అధికారంలోకి వచ్చి ప్రజలను మాయచేస్తోందన్నారు. బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్రామిరెడ్డి లోకల్ కాదంటూ దుష్ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ఆయన తెల్లాపూర్‌లోనే ఉంటున్నారని, అభ్యర్థి గుణగణాలు చూసి ప్రజలు ఓటేయాలని సూచించారు. పార్లమెంట్‌లో మన సమస్యలపై గళం విప్పే వాళ్లు కావాలా?.. గులాం గిరి చేసే వారు కావాలో? ప్రజలు నిర్ణయించుకోవాలని హరీష్ రావు అన్నారు. 2004 నుంచి ఇప్పటి వరకు గులాబీ జెండా మెదక్ పార్లమెంట్‌లో ఎగురుతోందన్నారు. మళ్లీ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంటులో గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంత ఎత్తుకు లేసిందో.. అంతగా తుస్సుమనిపించిందన్నారు. వందరోజుల్లో హామీలు నెరవేరుస్తామని చెప్పినా.. ఇప్పటికీ ఎలాంటి హామీలు నెరవేరలేదని హరీష్ రావు విమర్శించారు. ఇప్పటికే పేద మహిళలకు ఫించన్లు ఇస్తామన్న రేవంత్ రెడ్డి 42 లక్షల మందికి బాకీపడ్డారన్నారు. నిరుద్యోగ భృతి, పేద మహిళలకు ఫించన్లు ఇచ్చిన తరువాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు ఆడగాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు, రైతులకు రుణమాఫీలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని హరీష్ రావు తీవ్రస్థాయిలో విమర్శించారు.పటాన్ చెరులోని రుద్రారం గ్రామ పరిధిలో గణెలిష్ గడ్డకు మనకు అచ్చొచ్చిన స్థలమని ఎంపి గెలుపు పక్కా అని బిఆర్ఎస్ ఎంఎల్ఎ హరీష్ రావు తెలిపారు. మెదక్ పార్లమెంటులో 2004 నుండి 2024 వరకు బిఆర్ఎస్ పార్టీ గెలిచిందన్నారు. కాంగ్రెస్ పాల పొంగు లెక్క అయ్యిందని, హామీలు ఇచ్చి కాంగ్రెస్ మొత్తం మరిచి పోయిందని, హామీలు అమలు చేయక ముఖం చాటేసిందని, ప్రభుత్వం వచ్చి 125 రోజులు అయినా రుణమాఫీ ఎందుకు చేయలేదని ప్రశ్నించారు. పదివేల రూపాయలు మా అక్కా చెల్లలకు చెల్లించాకే కాంగ్రెస్ ఓటు హక్కు అడగాలని, పింఛన్లు ఇవ్వకుండా చోద్యం చూస్తున్నారని, నిరుద్యోగ భృతి మీద రోజుకో మాట మాట్లాడుతున్నారని, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అసెంబ్లీ సాక్షిగా అబద్ధం చెప్పారని దుయ్యబట్టారు. రైతులకు హామీలు ఇచ్చి మోసం చేశారని, అభయహస్తం అక్కరకు రాని హస్తం అయ్యిందని ఎద్దేవా చేశారు. కెసిఆర్ కిట్టు బంద్ అయ్యిందని, తిట్లు వచ్చాయని, వరికి 500 బోనస్ ఇవ్వలేదు అని అడిగారు. 15 వేల బోనస్ ఇస్తామని ఇప్పటివరకు ఇవ్వలేదని, భాష, సంస్కారం ఉండాలి కదా అని, వంద రోజుల కాంగ్రెస్ పాలనలో 200 మంది రైతులు చనిపోయారని, ఫేక్ వార్తలతో ఎన్నో రోజులు ఉండరని, మీలాంటి వారికి గుణపాఠం తప్పదని హరీష్ రావు హెచ్చరించారు. మొన్నటి ఎన్నికల్లో 38 వేల ఓట్ల మెజార్టీతో మహిపాల్ రెడ్డిని గెలిపించారని, పటాన్ చెరులో ఉంటారని, రేపు ఎంపిగా వెంకట్రామిరెడ్డి ఉమ్మడి మెదక్ కు సేవలు అందిస్తారని చెప్పారు. గల్లీ గల్లి తెలిసిన వ్యక్తి వెంకటామ్రిరెడ్డి అని, పార్లమెంట్ లో తెలంగాణ గళం విప్పుతాడని, ఎంతో మందికి సాయం చేశారని, వంద కోట్లతో విద్యా నిధి ఏర్పాటు చేశారని, బిజెపి నేత రఘునందన్ మంచిగా పని చేస్తే దుబ్బాకలో ఎందుకు గెలవలేదని ప్రశ్నించారు. ఎన్నో హామీలిచ్చి అమలు చేయలేదని, అందుకే రఘునందన్ ను 54 వేల ఓట్లతో ఓడించారని ఎద్దేవా చేశారు. వెంకట్రామి రెడ్డి అధికారికంగా అద్భుతమైన సేవలు అందించారని, పని చేసే కష్టపడే మనస్తత్వం ఉన్న వ్యక్తి అని హరీష్ రావు ప్రశంసించారు. టాన్ చెరు అభివృద్ధికి గళం విప్పుతారని, గళం ఎత్తేవారు కావాలా? గులాం గిరీ చేసే వారు కావాలా? అని అడిగారు. భవిష్యత్తులో అధికారం లోకి వచ్చేది బిఆర్ఎస్ పార్టీ అని, ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. అబద్దాలు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజలు బుద్ధి చెబుతారన్నారు.

# చంద్రబాబుకు ఓటేస్తే
## పథకాలన్ని మాయం

(మొదటి తరువాయి)



మధ్య జరుగుతున్న ఎన్నికలు కావు. ప్రజలకు, చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు. జగన్‌కు ఓటేస్తే.. ఇప్పుడున్న పథకాలు కొనసాగుతాయి. చంద్రబాబు అంటే ఎన్నికల ముందు గంగా.. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. చంద్రబాబుకు ఓటేస్తే పేదవాళ్లు మోసపోతారు. ఇవి పేదల తలరాతను మార్చే ఎన్నికలు. మేం ఎప్పుడూ పేదల పక్షమే. జరుగుతున్న మంచి కొనసాగాలంటే జగన్‌కు ఓటేయాలి. బాబుకు ఓటేస్తే ఇప్పుడున్న పథకాలన్నీ ఆగిపోతాయి.. పచ్చమీడియా గాడిదను తీసుకొచ్చి గుర్రం అని ప్రచారం చేస్తాయని సీఎం జగన్ మండిపడ్డారు. అందుకే ఇవి కేవలం ఎమ్మెల్యేలను, ఎంపీలను ఎన్నుకునే ఎన్నికలు మాత్రమే కావని.. మనం వేసే ఓటుతో మన తలరాతలు మార్చే ఎన్నికలు అని సీఎం జగన్ అన్నారు. గత 58 నెలలుగా ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలను భరోసా అని అన్నారు. ఇది జగన్ కు చంద్రబాబుకు మధ్య జరుగుతున్న ఎన్నికలు కావని.. ప్రజలకు చంద్రబాబు మోసాలకు మధ్య జరుగుతున్న ఎన్నికలు అని అన్నారు. ఇందులోజగన్ పేదల పక్షపాతి అని అన్నారు. కాబట్టి, కుటుంబంలోని ప్రతి ఓటు వైఎస్ఆర్ సీపీకి వేయాలని పిలుపు ఇచ్చారు. ప్రతి ఒకరు లోతైన ఆలోచన చేసి నిర్ణయం తీసుకోవాలని అన్నారు. జగన్ కు ఓటు వేస్తే ఇప్పుడు జరుగుతున్న మంచి అంతా కొనసాగుతుందని.. చంద్రబాబుకు ఓటు వేస్తే ఈ మంచి, పథకాలు అన్ని ఆగిపోతాయని అన్నారు. పల్నాడు జిల్లాలోని పిడుగురాళ్ల సమీపంలో అయ్యప్ప నగర్‌లో వైఎస్ఆర్ సీపీ మేమంతా సిద్ధం పేరుతో భారీ సభ నిర్వహించారు. చంద్రబాబు అంటేనే ఎన్నికల ముందు గంగ. అధికారం దక్కిన తర్వాత చంద్రముఖి. లకలక అంటూ పేదల రక్తాన్ని తాగే చంద్రముఖి. చంద్రబాబు గురించి ఎల్లో మీడియా చేస్తున్న ప్రచారం చూద్దాం. వీరు ఎంత ప్రమాదకారి అంటే.. వీరు చంద్రబాబుతో కూడబలుక్కొని ఒక గాడిదను తీసుకొస్తారు. ఆ గాడిదను గుర్రం అంటూ పదే పదే ఊదరగొడతారు. వీరి మోసపు రాజకీయాలు గత 30 ఏళ్లుగా చేసుకుంటూ వస్తూ ఉన్నారు. జాబు రావాలంటే బాబు రావాలని వీరు భ్రమ కల్పిస్తారు. 2014కు ముందు ఇవే చెప్పారు. చంద్రబాబు అధికారం లోకి ఇప్పటిదాకా మూడు సార్లు వచ్చారు. 14 ఏళ్లు సీఎంగా ఉన్నారు. ఇంత సుదీర్ఘ సమయంలో మీ ఇంట్లో, చుట్టుపక్కల ఎవరికైనా గవర్నమెంట్ జాబు వచ్చిందా? మీ బిడ్డ జగన్ వచ్చాక ఏకంగా మీ గ్రామాల్లోనే సచివాలయాలు నిర్మించి అందులో లక్షా 30 వేల ఉద్యోగాలు నియామకం చేశాం. వారిలో నా ఎస్సీలు, నా బీసీలు, నా మైనారిటీలు 80 శాతం మంది పని చేస్తున్నారని జగన్ అన్నారు. మీ బిడ్డ అధికారంలోకి వచ్చాక ఒక్క వైద్య రంగంలోనే 54 వేల పోస్టులు భర్తీ చేశాడు. గతంలో ఇదే కాలంలో చంద్రబాబు కేవలం 32 వేల ఉద్యోగాలను మాత్రమే నియామకం చేశారు. మరి జాబు కావాలంటే చంద్రబాబు 14 ఏళ్లు అధికారంలో ఉన్నప్పుడు ఎవరికైనా ప్రభుత్వ ఉద్యోగం ఇచ్చారా?. చంద్రబాబు హయాంలో ఒకరికైనా మంచి జరిగిందా?. జాబు రావాలంటే ఎవరు కావాలి?. జాబు రావాలంటే ఫ్యాను రావాలా.. లేక తుప్పు పట్టిన సైకిల్ రావాలా?. అధికారంలోకి రాగానే 2 లక్షల 31 ఉద్యోగాలు భర్తీ చేశాం. పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చాం. గతంలో రైతుకు ఏమీ చేయని చంద్రబాబు.. ఇప్పుడు మేలు చేస్తాడట. చంద్రబాబుది బోగస్ రిపోర్ట్.. జగన్‌ది ప్రోగ్రెస్ రిపోర్ట్. వ్యవసాయం దండగ అన్న వ్యక్తి చంద్రబాబే. 'కరెంట్ తీగలపై బట్టలు ఆరేసుకోవాలన్న వ్యక్తి చంద్రబాబు అంటూ సీఎం జగన్ ధ్వజమెత్తారు. రైతు రుణమాఫీ చేస్తానన్నాడు.. చేశాడా?. పగటిపూట 12 గంటల ఉచిత విద్యుత్ ఇస్తానన్నాడు.. ఇచ్చాడా?. బ్యాంకుల్లో పెట్టిన బంగారం విడిపిస్తానన్నాడు.. విడిపించాడా? ల్గ÷తులకు సున్నా వడ్డీ, ఇన్‌ఫుట్ సబ్సిడీ ఎగ్గొట్టేశాడు.

# భువనగిరి ఎంపి గెలుపే లక్ష్యం

(మొదటి తరువాయి)

కార్యక్రమాలపై నేతలకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఈనెల 21న నామినేషన్ వేయనున్న నేపథ్యంలో అదే రోజు భువనగిరిలో బహిరంగ సభ నిర్వహించాలని సీఎం సూచించారు. మే తొలి వారంలో నిర్వహించే సభకు ప్రియాంకగాంధీని ఆహ్వానిస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. గెలుపు కోసం ప్రజలను కలిసి నేరుగా ఓట్లు కోరాలని అన్నారు. ఈ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగ ఆముందుకు సాగాలన్నారు. మనం అమలు చేస్తున్న ఆరు గ్యారెంటీలను ప్రజల ముందు పెట్టాలని సూచించారు. నియోజకవర్గ ఇన్‌ఛార్జి రాజగోపాల్‌రెడ్డి, లోక్‌సభ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యతోపాటు ముఖ్యనాయకులు హాజరయ్యారు. భువనగిరిలో చామల కిరణ్‌కుమార్ రెడ్డి గెలుపు కోసం నాయకులు , కార్యకర్తలు కృషి చేయాలని సీఎం కోరారు.

# కాంగ్రెస్‌లో గ్రూపులే రేవంత్‌కు చిక్కులు

(మొదటి తరువాయి)

స్వయంగా రేవంత్ అనుకుంటున్నారన్నారు. పీసీసీ పదవి వేరే.. సఎం పదవి వేరేనన్నారు. సీఎం పదవి కోసం పదిమంది పోటీపడుతున్నారని.. సెకండ్ పొజిషన్ కోసం కాంగ్రెస్‌లో పోటీపడుతున్నారన్నారు. భట్టి బీ ట్యాక్స్ అని కాంగ్రెస్ వాళ్లే లీకులు ఇచ్చారన్నారు. చంద్రబాబుకు, రేవంత్‌కు సేమ్ పోలికలు ఉన్నాయన్నారు. ఎల్లో కాంగ్రెస్, గ్రీన్ కాంగ్రెస్, గాంధీ కాంగ్రెస్ పేరుతో మూడు గ్రూప్‌లు ఉన్నాయని.. 25 మందితో తన వర్గం ఎమ్మెల్యేలకు తోడుగా బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను తెచ్చుకోవాలని రేవంత్ చూస్తున్నారన్నారు. రేవంత్‌కు పోటీగా 25 మంది ఎమ్మెల్యేలు టచ్‌లో ఉన్నారని ఉత్తమ్ కామెంట్ చేశారని.. సీఎం స్థాయిలో ఉండి కుట్ర చేస్తున్నారనడం ఆయన రేవంత్ అసమర్థతకు నిదర్శనమన్నారు. గేట్లు ఓపెన్ చేసినా, విండోలను ఓపెన్ చేసినా ఎవరు కాంగ్రెస్‌లోకి వెళ్లడం లేదన్నారు. రేవంత్ రెడ్డికి కాంగ్రెస్‌లో కంఫర్ట్ లేదని.. సొంత దుకాణం కోసం రేవంత్ రెడ్డి ప్రయత్నం చేస్తున్నారన్నారు. గేట్లు ఎత్తేమని చెబుతున్నారు కదా.. ఎక్కడ ఎమ్మెల్యేలు? అంటూ ప్రశ్నించారు. తాము గేట్లు ఎత్తాల్సిన అవసరం లేదని.. కాంగ్రెస్ పార్టీని ఎవరు ఏమి చేయాల్సిన అవసరం లేదని.. వాళ్ల మధ్య విభేదాలే వాళ్లను వీక్ చేస్తాయన్నారు. తమ మా ఎమ్మెల్యేలు ఎవరితో టచ్‌లో లేరని.. బీజేపీ ప్రజలను నమ్ముకుందన్నారు. కాంగ్రెస్ పార్టీలో వాళ్లలో వాళ్లే కొట్టుకుంటారన్నారు. ప్రభుత్వం కూలిపోతుందని.. ముఖ్యమంత్రి వెంట భారీ వ్యవస్థ ఉన్నప్పటికీ కుట్ర జరుగుతుందని రేవంత్ అంటున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీలో ఐదుగురు షిండేలు ఉన్నారని.. రేవంత్ రెడ్డి ఎ÷-లాన్ ఏ అంటే పార్టీలో ఉంటే.. నా వెంట ఎంత మంది వస్తారు ప్లాన్ బీ అంటే.. పార్టీ నుంచి బయటకు వచ్చి సొంతంగా దుకాణం పెట్టుకుంటే ఎంత మంది వస్తారు ? అన్నారు. రేవంత్ టెన్షన్ తట్టుకొలేక ఓ ఐపీఎస్ అధికారి గుండెపోటుతో మరణించారని ఆరోపించారు.

# కుంటపల్లి శ్రీ రామలింగేశ్వర దేవాలయంలో పంచాంగ శ్రవణం

**తరంగాలు /సంగెం**
మండలంలోని కుంటపల్లి గ్రామంలోని గల శ్రీ రామలింగేశ్వర స్వామి వారి దేవాలయం చెర్మెన్ :- ఇందూరి శివారెడ్డి ఆధ్వర్యంలో వేద పండితులు అప్పే నాగార్జున శర్మ చే పంచాంగ శ్రవణం శ్రీ రామలింగేశ్వర దేవాలయం ప్రాంగణంలో జరుపబడినది. ఈ పవిత్రమైన ఉగాది పండుగ రోజున పంచాంగం వినడం ఆనవాయితీ ఈరోజు గ్రామ పెద్దలు, ప్రజలు కొత్త సంవత్సరంలో తమ భవిష్యత్తుకు సంబంధించిన విషయాలను తెలుసుకోవడం తెలుగువారి ఆచారం హిందూ పంచాంగం ప్రకారం ప్రతి సంవత్సరం చైత్ర శుద్ధ పాడ్యమి రోజున ఉగాది పండుగను జరుపుకోవడం ఆనవాయితీ, అసలు "యుగాధి "పండుగను , రాను రాను వాడుక భాషగా పరంగా



ఉగాదిగా మారినదనితెలిపారు. హిందూ గ్రంధాల ప్రకారం చూస్తే యుగాధి పండుగని పంతులుగారు తెలిపారు. ఈ పండుగ రోజు నుండి వచ్చే ఏడాది వరకు తమ యొక్క రాశి ఫలాలు, గ్రహాల స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని ఏమైనా లోపాలు ఉన్నాయని తెలుసుకుంటారు. వీటితోపాటు కొత్త ఏడాదిలో ఎంత మేరకు వర్షం కురుస్తుంది. పంట పొలాల పరిస్థితిలు ఎలా ఉంటాయి అని తెలుసుకుంటారు ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ప్రముఖులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొనడం జరిగింది.

# మత్తు పదార్థాల నుండి యువతను

**-వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ**

**తరంగాలు ప్రతినిధి/హన్మకొండ**
నేటి యువతను మత్తు పదార్థాలకు బానిస కాకుండా కాపాడుకుందామని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ అధికారులకు పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర యాంటీ నార్కోటిక్స్ బ్యూరో అధ్వర్యంలో గంజాయి, కల్తీ కల్లు వినియోగం జరిగే అనర్థాలపై రూపోందిన వాల్ పోస్టర్‌ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝూ బుధవారం అధికారులతో కలిసి అవిష్కరించారు. రాష్ట్రంలో గంజాయితో పాటు కల్తీ కల్లు వినియోగం ద్వారా వ్యక్తులతో పాటు సమాజానికి జరిగే నష్టాన్ని తెలిపే రీతి రూపోందించిన ఈ వాల్‌పోస్టర్‌లో గంజాయి, కల్తీ కల్లు విక్రయాలకు పాల్పడితే ఫిర్యాదు చేయాల్సిన టోల్ ఫ్రీ నంబర్‌తో ఈ అవగాహన పోస్టర్లను రూపోందించడం జరిగింది. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ గంజాయి మహమ్మారి



యువతను పట్టిపీడిస్తోంది. తద్వారా వారి జీవితాలు విచ్చిన్నం కావడంతో పాటు తల్లిదండ్రులు మానసిక క్షోభకు గురైవుతున్నారని. గంజాయి నిర్మూలనకు ప్రజలందరు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి మత్తు పదార్థాల విక్రయాలకు పాల్పడేవారి సమాచారాన్ని ఇవ్వాలని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గొప్యంగా వుంచబడుతాయని. అధే విధంగా మత్తు పదార్థాల కట్టడి కోసం పోలీస్ అధికారులు మరింత శ్రమించించాల్సిన వుందని. గంజాయి రహిత కమిషనరేట్ మనందరి లక్ష్యమని వరంగల్ పోలీస్ కమిషనర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమములో పరిపాలన అదనపు డిసిపి రవి, ట్రైనీ ఐ.పి.ఎస్ శుభం నాగ్, వరంగల్ పోలీస్ కమిషనరేట్ యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఏసిపి సైదులు, సిసిఆర్‌బి ఏసిపి డేవిడ్, యాంటీ నార్కోటిక్స్ బ్యూరో ఇన్స్‌స్పెక్టర్ సురేష్, సిసిఆర్‌బి ఇన్స్‌స్పెక్టర్లు గణేష్,శ్రీధర్ రావు పాల్గోన్నారు.

# మోడీ ఆశీర్వాదంతో వరంగల్ పార్లమెంట్ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తా

**-అరూరి రమేష్...**

**తరంగాలు న్యూస్ తొర్రూర్**
దేశం సుభిక్షంగా. ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలంటే 3వసారి నరేంద్ర మోడీ ప్రధాని కావాలని ప్రజలంతా కోరుకుంటున్నారని, అందుకు పార్టీ శ్రేణులు సైనికుల్లా పనిచేయాల్సిన అవసరం ఉందని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ పిలుపునిచ్చారు.ఈరోజు తొర్రూరు లో స్థానిక వెంకటేశ్వర కళ్యాణ మండపం లో తొర్రూరు అర్బన్, రూరల్, పెదవంగర మరియు రాయపర్తి మండలాల బిజెపి పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత పది సంవత్సరాల పాలనలో అవినీతి లేని పాలనను అందించి అంతర్జాతీయ స్థాయిలో భారతదేశానికి కీర్తి ప్రతిష్టలు తీసుకొచ్చిన ఘనత మన ప్రధాని నరేంద్ర మోడీ కి దక్కుతుందన్నారు. గతంలో ఇక్కడి నుంచి ప్రాతినిధ్యం వహించినవారు ఈ ప్రాంత అభివృద్ధికి ఎలాంటి కృషి చేయకపోయినా ఈ ప్రాంత



అభివృద్ధికి మోడీ కృషి చేశారని, ఈసారి తనను ఆశీర్వదించి గెలిపిస్తే ప్రధాని మోడీ ఆధ్వర్యంలో వరంగల్ అభివృద్ధికి కృషి చేస్తానని అందులో భాగంగా మామునూరు విమానాశ్రయం, వరంగల్ ఏనుమాములలో ఫుడ్ ప్రాసెసింగ్ పరిశ్రమ, పాలకుర్తిలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ తో పాటు మోడల్ పార్లమెంట్ నియోజకవర్గంగా అభివృద్ధి చేసి చూపిస్తానని హామీ ఇస్తున్నట్లు చెప్పారు. ప్రజల కష్టసుఖాలు తెలిసిన వ్యక్తిగా, నాయకులు, కార్యకర్తలను సమన్వయం చేసుకొని, ఈ ప్రాంత అభివృద్ధిలో తన వంతు కృషి చేసేందుకు మీ ఆశీర్వాదాలు అందించాలని కోరారు.రాయపర్తి మాజీ ఎంపీపీ నాగపురి రాంబాబు, తొర్రూరు పట్టణానికి చెందిన చలువాది సత్యనారాయణ,కేవ్ సింగ్ ,లతో పాటు మరికొంత మంది పార్టీ లో చేరారు. పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు మార్తినేని ధర్మారావు,వన్నాల శ్రీరాములు, డాక్టర్ టి రాజేశ్వరరావు, మానుకోట జిల్లా అధ్యక్షులు వైవీ రావు, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు లేగ రామ్మోహన్ రెడ్డి,మురళీధర్ గౌడ్, కుమారస్వామి, కోటేశ్వర్, మురళీ, మనోహర్, తిరుపతి రెడ్డి, దామోదర్ రెడ్డి,ధర్మారపు వెంకన్న, కొలుపుల శంకర్, పల్లె కుమార్,సాయిని ఝాన్సీ,రచ్చ కుమార్, నరేందర్, పులేందర్, అలిసేరి రవిబాబు, వడ్లకొండ రవి, బొచ్చు సురేష్, పైండ్ల రాజేష్, మంగళపల్లి యాకయ్య,గడల శేఖర్,, గట్ల భరత్, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్య కార్మికురాలిపై దాడి..

**-త్రాగు నీరు అడగడానికి వెళ్లి గేటు తాకినందుకు కులం పేరుతో దూషణ..**

**తరంగాలు /పరకాల:**
పరకాల పట్టణ కేంద్రంలోని కోర్టు సమీపంలో ఇరవై వార్డ్ కి సంబందించిన గల్లీలో పారిశుధ్య కార్మికురాలు చుక్క కమల పని చేసి దాహర్తి తీర్చుకోవడం కొరకు పల్లెబోయిన రామన్న ఇంటికి వెళ్లి గేటు తీయగానే తన కూతురులు శశి,రేఖ అను అక్క చెల్లెల్లు ఇరువురు ఆ కార్మికురాలును ఓ మాదిగ కులం దాన, ఊడ్చుకునే దాన అంటూ నానా బూతులతో దూషిస్తూ,తన చేతికి అందిన ఒక ఇనుప రాడ్డుతో కార్మికురాలి తలపై, వీపు పై, ఛాతి పై దాడి చేశారాని భాధితురాలు కన్నీరు పెట్టుకుంది. పట్టణ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుతూ నానా చాకిరీ చేస్తున్న మాపై దాడి అమానుశమని దాడికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని తోటి కార్మికులు దాదాపు 50 మంది కార్మికులు డిమాండ్ చేశారు.



## ఉగాది పండగ సందర్బంగా ఖమ్మం రైల్వేస్టేషన్ లో యాచాకులకు అన్నదానం



**తరంగాలు //ఖమ్మం టౌన్ //**
ఈ రోజూ ఉగాది పండగ పురస్కరించుకొని కాండవెల్లి ప్రసాద్ ఖమ్మం రైల్వే స్టేషన్ ప్రాంగణం లో అన్నం పాకెట్స్ యాచాకులకి ఇవ్వడం జరిగింది ఈ సందర్బంగా ప్రసాద్ పేదలకి సాయం చేయటం వారికీ ఆకలి తీర్చటం సంతోషం గా ఉంటుంది అని వారు నీరంతరం సాయం చేయటం సంతోషం గా ఉంటుంది అని వారు తెలిపారు.

## మహనీయుల జయంతి గొడ పత్రికలను ఆవిష్కరించిన ఆర్ కృష్ణయ్య ఎంపీ రాజ్య సభ

**-మహాత్మ ఫూలే కు భారతరత్న ప్రకటించాలి తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ డిమాండ్.**



**తరంగాలు //హైదరాబాద్ టౌన్ //**
ఈ రోజూ నల్లకుంట బిసి సంఘం ఆఫీసిలో తెలంగాణ సోషలిస్ట్ స్టూడెంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రము లో నిర్వాయించే మహనీయుల జయంతి గొడ పోస్టర్లును ఆవిష్కరణ చేసి వారు మాట్లాడుతూ ప్రజలందరు మహనీయుల జయంతి కార్యక్రమలు చేయాలని వారు ఈ సందర్భంగా పిలిపునిచ్చారు వారి పోరాట ఫలితలే ఈ రోజూ మనం అనుభవిస్తూన్నాం అని వారు అన్నారు. మహాత్మ జ్యోతిభా ఫూలే కు భారతరత్న ప్రకటించాలని ఈ సందర్భంగా అన్నారు ఈ కార్యక్రమం లో ఫౌండర్ ప్రెసిడెంట్ కూరెళ్ళ మహేష్, రమేష్, నాయుడు ,శ్రీనివాస్, రాజు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుడు సామ సైదులు మరణం పాఠశాలకు తీరని లోటు




**తరంగాలు/మిర్యాలగూడ ప్రతినిధి**
చెన్నైపాలెం ఉన్నత పాఠశాల భౌతికశాస్త్ర ఉపాధ్యాయుడు సామ సైదులు మరణం పాఠశాలకు తీరని లోటని చెన్నైపాలెం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమ్మడి సైదిరెడ్డి అన్నారు.గుండెపోటుతో మృతి చెందిన సైదులు చిత్ర పటానికి ఉపాద్యాయులు, విద్యార్దిని ,విద్యార్థులతో కలిసి పూలదండ వేసి నివాళులు అర్పించి మౌనం పాటించారు. నిత్యం విద్యార్థుల ఉన్నతి కోసం తాపత్రయపడే సైదులు మరణం వెల కట్టలేనిదని అన్నారు.కార్యక్రమంలో ఉపాద్యాయులు గోపి, సైదయ్య,అంజమ్మ, మక్ల, నర్సింహాస్వామి,మాలోత్ దశరథ్ నాయక్,శ్రీదేవి, దుర్గా మల్లేశ్వరి,తీర్పమ్మ,రాము, విజయలక్మి తదితరులు పాల్గొన్నారు.

## తాగునీటి కోసం తండా వాసుల ఇబ్బందులు

**తరంగాలు /నరసింహుల పేట**
నరసింహుల పేట మండలంలోని బాసు తండా గ్రామపంచాయతీకి కొద్దిరోజులగా మిషన్ భగీరథ నీరు రాకపోవడంతో పాటు తాగునీటి బావికి ఉన్న మోటారు ఐదు రోజుల కిందట కాలిపోవడంతో తండా ప్రజలు నీళ్ల కోసం అష్ట కష్టాలు పడుతున్నారు.అధికారులకు విన్నపించిన ఎలాంటి ఫలితం లేదని వాపోతున్నారు. ఎండాకాలం కావడంతో తండాల్లో త్రాగునీరు లేక పొలాల వద్దకు వెళ్లాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉన్నతాధికారులు పరిష్కరించాలని గిరిజనలు కోరుతున్నరు



## పారిశుధ్య కార్మికురాలపై దాడిని ఖండిస్తున్నాం




**తరంగాలు /పరకాల:** పరకాల మున్సిపాలిటీలో పనిచేస్తున్నటువంటి రోజువారి డ్యూటీలో ఉన్న చుక్క కమలపై పరకాల పట్టణంలోని కోర్టు ముందున్న కాలనీకి చెందిన గృహంలోని మహిళలు శశి, రేఖ అనే ఇద్దరు రోడ్డు శుభ్రం చేస్తున్న క్రమంలో ఆమెకు దాహం వేసినందున పని చేస్తున్న కమల త్రాగునీటి కోసం వారిని అడుగుతే వారు ఇలాంటి దాడి చేయడం హేయమైనదని, అంతేకాదు పారిసిద్ధ కార్మికురాలు వారు నిత్యం ప్రజలను కోసం పనిచేసే వ్యక్తిత్వం ఉన్న మహిళలపై ఇలాంటి పూనుకోవడం దారుణమైన సంఘటన అని దాడి చేసినటువంటి సదరు ఇద్దరు మహిళలపై కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుని పారిశుధ్య కార్మికురాలైన దళిత మహిళ చుక్క కమలకు న్యాయం చేయవలసిందిగా పరకాల మండల, పట్టణ ఎస్సీ విభాగం పక్షాన డిమాండ్ చేస్తున్నాం.

## చిన్నారుడు కాంగ్రెస్ పార్టీ అంటే ఎంత అభిమానమో



**తరంగాలు/వరంగల్ జిల్లా ప్రతినిధి:** వరంగల్ వర్ధన్నపేట నియోజకవర్గం14 డివిజన్ ఏనుమాముల బాలాజీ నగర్ గ్రామానికి చెందిన సిరిగిరి రాజ్ కుమార్ కొడుకు కార్తికేయ తండ్రి రాజకుమార్ తాత సిరిగిరి జంపయ్య కాంగ్రెస్ పార్టీ అంటే చాలా అభిమానం వర్ధన్నపేట శాసనసభ్యులు ఎమ్మెల్యే నాగరాజు గెలుపు కోసం అహర్నిశలు గెలుపు కోసం చాలా కృషి చేశారు కానీ ఈ చిన్నారుడు మాటలల్లో కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన ఆరు గ్యారెంటీల పథకం పై చాలా మందికి చిన్నారుడు వివరించడంలో చాలా మంది స్థానిక ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు ప్రజలతో ఈ చిన్నారుడు మాటలల్లో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారంటీ పథకాల భాగంగా ఒక నిరు పేద కుటుంబం అడగగా ఈ చిన్నారుడు తల్లి మాటలు వివరించడంలో చాలామంది హర్షం వ్యక్తం చేశారు.

## మహబూబాబాద్ వ్యవసాయ మార్కెట్ కు నాలుగు రోజుల సెలవు




మహబూబాబాద్ మార్కెట్ కు నాలుగు రోజుల సెలవు ఉన్నట్లు వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి బుధవారం ప్రకటన తెలిపారు. ఉగాది పండుగ, రంజాన్, శనివారం, ఆదివారం వారంతపు సెలవుల సందర్భంగా మార్కెట్ యార్డునకు సెలవు ప్రకటించినట్లు పేర్కొన్నారు . తిరిగి ఏప్రిల్ 15 సోమవారం మార్కెట్ నందు క్రయవిక్రయలు జరుగుతాయని రైతు సోదరులు, వ్యాపారులుఇట్టి విషయాన్ని గమనించవలెను.

## వైసిపి పాలనలో అవినీతి రాజ్యం

(మొదటి తరువాయి)

ఏర్పాటు చేశారని పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. పంటకు మొలకలు వస్తున్నాయని రైతులు చెబితే మంత్రి కారుమూరి నాగేశ్వరరావు చిన్నచూపు చూశారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. దేశానికి అన్నం పెట్టే రైతును మంత్రి ఏడిపించారని గుర్తుచేశారు. ఆ మంత్రి కుమారుడు ఎన్నికల బరిలో ఉన్నారని, అతనికి బుద్ధి చెప్పాలని ప్రజలకు పిలుపునిచ్చారు. వైసీపీ మంత్రుల తీరు సరిగా లేదని పవన్ కల్యాణ్ మండిపడ్డారు. పోలవరం ప్రాజెక్టు గురించి అడిగితే ఇరిగేషన్ మంత్రి డ్యాన్సులు చేస్తాడని.. బూతులు తిట్టే మరో మంత్రి ఉన్నాడని మండిపడ్డారు. మంత్రులు బాధ్యత మరిచారని పవన్ కల్యాణ్ ధ్వజమెత్తారు. రాష్ట్రంలో జగన్ పాలనకు స్వస్తి పలకాలనే ఉద్దేశంతో కొన్ని త్యాగాలు చేశామని పవన్ కల్యాణ్ వివరించారు. టికెట్ల కేటాయింపులో త్యాగాలు చేయాల్సి వచ్చిందని గుర్తుచేశారు. అనకాపల్లి నుంచి అన్నయ్య నాగబాబు పోటీ చేయాల్సి ఉందన్నారు. పొత్తు వల్ల టికెట్ త్యాగం చేయాల్సి వచ్చిందని వివరించారు. సీఎం జగన్ క్లాస్ వార్ అంటున్నారు.. క్లాస్ వార్ అంటే.. డబ్బున్న వారు పేదవారిని దోచుకోవడమా..? అని పవన్ కల్యాణ్ అడిగారు. మధ్య తరగతి వారు, పేదల సమస్యలు తనకు తెలుసు అని పవన్ కల్యాణ్ అన్నారు. ఉద్యోగుల సీపీఎస్ సమస్య పరిష్కరించే ప్రయత్నం చేస్తామని అన్నారు. కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన ఏడాదిలోపు పరిష్కరిస్తామని హామీనిచ్చారు.

# కుట్రపూరితమైన స్వార్థ రాజకీయాలు చేసేది బిజెపి పార్టీ

-దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు.
-కుల మత విభేదాలు లేకుండా నాయకత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ.
-వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య



**తరంగాలు /పరకాల:** హనుమకొండ లోని పరకాల శాసనసభ్యులు మరియు వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ రేవూరి ప్రకాశ్ రెడ్డి నివాసంలో ఏర్పటు చేసిన పరకాల టౌన్ బూత్ కమిటీ, సమన్వయ కమిటీ సమావేశంలో వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ కుట్రపూరితమైన స్వార్థ రాజకీయాలు చేసేది బిజెపి. కుల మత విభేదాలు లేకుండా నాయకత్వం ఉన్న పార్టీ కాంగ్రెస్ పార్టీ. మోడీ పదేళ్ళ లో కులాల కొట్లాటలు తెచ్చాడే తప్ప అభివృద్ధి చేయలేదు. దేవుళ్ల పేరుతో బీజేపీ రాజకీయాలు చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు. భవిష్యత్ తరాలకు బిజెపి ప్రమాదకరంగా మారింది. దీన్ని ప్రజలు గమనించి తగిన బుద్ధి చెప్పాలి. 500 ఉన్న గ్యాస్ సిలిండర్ ను 12 వందలు చేసిన ఘనత మోడీ సర్కార్ కి దక్కింది. అదానీ - అంబానీ రిలయన్స్, జియో ల కోసమే బీజేపీ పనిచేస్తుంది. దేశ అభివృద్ధి కోసం రాహుల్ గాంధీ అద్భుతమైన మేనిఫెస్టో తయారు చేశారు. రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితేనే అందరి కష్టాలు తీరుతాయి. కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లో విస్తృతంగా ప్రచారం చేయాలి. బూత్ పటిష్టంగా ఉంటేనే పార్టీ అభివృద్ధి చెందుతుంది. బూత్ స్థాయి కార్యకర్తలు పార్టీ కి పునాది. ప్రజలను కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో, సహనంతో పని చేయాలి. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే మొలుగూరి బిక్షపతి, పరకాల నియోజకవర్గ కోఆర్డినేటర్ అశోక్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రామకృష్ణ పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ బూత్ కమిటీ సభ్యులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత "ప్రధాని నరేంద్ర మోడీది"

-ప్రధాని మోడీ నేతృత్వంలో దేశంలో అవినీతి రహిత పాలన...
-బీజేపీ లోకీ భారీగా వలసలు.
-వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గంలో సుడిగాలి పర్యటనలో బీజేపీ అభ్యర్థి ఆరూరి రమేష్.





**తరంగాలు ప్రతినిధి/వర్ధన్నపేట** అవినీతి రహిత పాలనతో, భారతదేశ కీర్తిని ప్రపంచ స్థాయిలో నిలిపిన ఘనత ప్రధాని నరేంద్ర మోడీదేనని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గం బిజెపి అభ్యర్థి, మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ అన్నారు. బుధవారం ఐనవోలు మండలం పంతిని గ్రామానికి చెందిన పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పెద్ద ఎత్తున బిజెపిలో చేరారు. పంతిని గ్రామంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన గ్రామ ఉప సర్పంచ్ దొంతి రాజిరెడ్డి, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు బుస సురేష్, సీనియర్ బిఆర్ఎస్ నాయకులు అమరేందర్ రావు తోపాటు సుమారు వందమంది కార్యకర్తలు బిజెపిలో చేరారు. కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి బిజెపి వరంగల్ పార్లమెంట్ అభ్యర్థి ఆరూరి రమేష్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా ప్రధాని మోదీ పట్ల రోజురోజుకు ఆదరణ పెరుగుతుందని, నరేంద్ర మోడీ మూడవసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని అన్నారు. వరంగల్ పార్లమెంట్ నుంచి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో పనిచేసే



అవకాశం కల్పించాలని వరంగల్ పార్లమెంట్ ప్రజలను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కొండేటి శ్రీధర్, కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు తిరుపతి రెడ్డి, వరంగల్ జడ్పీ వైస్ వైస్ చైర్మన్ శ్రీరాములు, అయినవోలు దేవస్థాన కమిటీ మాజీ చైర్మన్ జైపాల్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# 7 నెలలు పిఆర్ సి ని విడుదల చేయాలి

-రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా...



**తరంగాలు ప్రతినిధి/వరంగల్‌ట** నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న ఉద్యోగులకు రావాల్సిన 7 నెలల పి.ఆర్.సి.ఏరియర్స్ వెంటనే విడుదల చేయాలని ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.నేషనల్ హెల్త్ మిషన్ లో పనిచేస్తున్న సుమారు 17 వేల మంది ఉద్యోగులందరికీ ఫిబ్రవరి 2024 నెల వేతనము ప్రభుత్వం అకౌంట్లో ఏప్రిల్ 8 న క్రెడిట్ చేయడం జరిగింది. మహిళా ఉద్యోగులకు 180 రోజుల వేతనంతో కూడిన ప్రసూతి సెలవులు అమలు చేయాలన్నారు.ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ ప్రతి నెల 1వ తేదీన వేతనాలు ఇచ్చే విధంగా ప్రభుత్వం ఆలోచన చేయాలన్నారు. మార్చి 2024 వేతనం పెండింగ్లో ఉంది. మార్చి వేతనం కూడా త్వరలో ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు. 510 జీ.వో.లో నష్టపోయిన 4000 కుటుంబాలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని వేదుకున్నారు. ఎన్ హెచ్ ఎం ఉద్యోగులందరికీ రెగ్యులర్ ఉద్యోగుల యొక్క బేసిక్ వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎన్ హెచ్ ఎం కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగులందరికీ కూడా ప్రక్షాళన చేసి రెగ్యులరైజ్ చేయాలని నేషనల్ హెల్త్ మిషన్ కాంట్రాక్ట్ అండ్ ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఏఐటీయూసీ నాయకుడు, ఎన్ హెచ్ ఎం ఆల్ క్యాడర్స్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రామ రాజేష్ ఖన్నా డిమాండ్ చేశారు.

# పాఠశాలల వసతుల ను మెరుగుపరచాలి

## -ఎంపీడీవో శ్రీనివాసరావు



**తరంగాలు /డోర్నకల్**

ప్రభుత్వ పాఠశాలల వసతులను మెరుగుపరచాలని డోర్నకల్ ఎంపీడీవో శ్రీనివాసరావు తెలిపారు స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ సభ్యులు చైర్మన్ ల తో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ పాఠశాలలకు మంచినీరు సౌకర్యంతో పాటు చిన్న చిన్న మైనర్ రిపేర్ లాంటి ఉంటే వెంటనే చేయాలని సూచించారు బాలికల మరుగుదొడ్ల నిర్మాణం గతంలో నిర్మించిన మరుగుదొడ్లను మరమ్మత్తులు చేయించాలని సూచించారు పాఠశాలలకు మంజూరైన నిధులను సక్రమంగా సద్వినియోగం సద్వినియోగం చేయాలని తెలిపారు డోర్నకల్ పి ఆర్ ఏ ఈ సత్తార్ అలీ మాట్లాడుతూ ప్రభుత్వం పాఠశాలలకు మంజూరు చేసిన నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు సమావేశంలో శంకర్ నాయక్ లక్ష్మ వై సాయిబాబా తదితరులు పాల్గొన్నారు

# మతసామరస్యానికి ప్రతీక రంజాన్

## -ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచందర్‌నాయక్





**తరంగాలు / నర్సింహులపేట**

ఇఫ్తార్ విందు ఆత్మీయతకు,మతసామరస్యానికి ప్రతీక అని,ముస్లింలకు రంజాన్ పండుగ పవిత్ర పండుగని ప్రభుత్వ విప్,డోర్నకల్ ఎమ్మెల్యే రాంచంద్రనాయక్ అన్నారు.బుధవారం మండల కేంద్రంలో రంజాన్ మాసాన్ని పురస్కరించుకొని పిఎసిఎస్ డైరెక్టర్ పోలేపల్లి రజనీకాంత్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకుడు వెన్నం రవీందర్ రెడ్డి,కడుదుల రామకృష్ణ,అలువాల శ్రీనువాస్,ఎరనాగి రమేష్ ఆధ్వర్యంలో ముస్లింలకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశారు.ఉపవాసం ఉన్న ముస్లింలకు స్వీట్లు తినిపించి విరివింపజేశారు.మతగురు మౌలానాసాబ్ ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రార్ధనలు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల శాఖ అధ్యక్షుడు జినుకల రమేష్,గ్రామ శాఖ అధ్యక్షుడు,పెద్దనాగారం స్టేజి గ్రామ మాజీ సర్పంచ్ బొబ్బ సోమిరెడ్డి,ఎస్టీ సెల్ మండల అధ్యక్షుడు బానోతు దశ్రు నాయక్,జిల్లా ప్రధాన కార్యదర్శి ఇర్రి లింగారెడ్డి,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు దాసరోజు రాజశేఖర్,తోట సురేష్, ఎండీ. మహబూబ్ ఖాన్, గుండాల బిక్షం,నెలకుర్తి చంద్రారెడ్డి,కొండ్రెడ్డి ఎల్లారెడ్డి, బీసీ సెల్ అధ్యక్షులు గుండాగాని వెంకన్న,చల్ల మధు,ఎండి మున్వర్, ఎండీ . సలీం,పల్లెల శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

# భారీగా తగ్గిన మిర్చి ధర

# రైతులు ధర

## -కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో రైతులకు తీవ్రంగా నష్టాలు జరుగుతున్నాయా



**తరంగాలు/కేసముద్రం/**

కేసముద్రం మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ కు జాతీయస్థాయిలో మంచి గుర్తింపు పొందిన మార్కెట్ క్రయవిక్రాలలో కేసముద్రం మార్కెట్ అగ్రగామిగా నిలిచింది. కానీ రానున్న రోజుల్లో కేసముద్రం మార్కెట్ కు రైతులు పండించిన ఉత్పత్తులను కేసముద్రం మార్కెట్కు తీసుకు రావాలంటే జంకుతున్నారు. ఎప్పుడు ఏ రేటు ఎలా పలుకుతుందో ఇక్కడ మార్కెట్లో ఊహించరాని విషయం అని రైతులు ఆందోళన చెందుతున్నారు. ముందు ముందు రానున్న రోజుల్లో పండించిన సరుకులను మార్కెట్కు తీసుకు రావాలంటే పంట పెట్టుబడులు పెట్టిన రూపాలు వచ్చే పరిస్థితులు కేసముద్రం మార్కెట్లో విక్రయిస్తే రైతులకు న్యాయం గా ధరలు లభించడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మిర్చి మార్కెట్ వరంగల్ మరియు ఖమ్మం మహబూబాబాద్ మార్కెట్లలో బుధవారం మిర్చి రేటు17000 వేలకు పైగా పలకడంతో రైతులకు న్యాయబద్ధంగా అమలు కాగా కానీ కేసముద్రం వ్యవసాయ మార్కెట్లో బుధవారం 600 బస్తాలు మిర్చి విక్రయానికి రాగా ఒక్క మిర్చి కూటుకు మాత్రమే 15000 వేల రూపాయలు ధర పలికిందని మిగతా 60 కూట్ల చిల్లర మిర్చి బస్తాలకు 11 వేల నుంచి 13000 వేలకు ధర మించగా పోవడంతో బుధవారం మిర్చి రైతులు ఆందోళన చేయగా విషయం తెలుసుకున్న జిల్లా వ్యవసాయ మార్కెట్ అధికారి డిఎంఓ వెంకట్ రెడ్డి మరియు మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య కేసముద్రం వ్యవసాయ మార్కెట్ కు చేరుకొని రైతులకు సర్ది చెప్పి రైతులు శాంతియుతంగా ధర్నా విరమించేలా తిరిగి రైతులకు రీటెండర్ వేయిస్తానని చెప్పి హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. తిరిగి వ్యాపారులు రైతు సంఘాల నాయకుల ఆధ్వర్యంలో మరియు మార్కెట్ పోలీస్ అధికారుల సమక్షంలో రీటెండర్ నిర్వహించి ఉదయం వేసిన ధర కన్నా తిరిగి ప్రతి ఒక్క కూటుకు 300 నుంచి 500 వరకు ధర పెంచి వ్యాపారులు కొనుగోలు చేశారు.

# కరువుకు కారణం నాటి కెసిఆర్ ప్రభుత్వమే

## -కావాలనే తప్పుదోవ పట్టించే నాటకాలు
## -బిఆర్ఎస్‌పై మంత్రి కొండా సురేఖ ఆగ్రహం



**తరంగాలు/మెదక్,**

రైతుల పంటలు ఎండిపోవడానికి కారణం గత బీఆర్ఎస్ ప్రభుత్వమేనని మంత్రి కొండా సురేఖ విమర్శించారు. గత ఏడాదిగా ప్రణాళిక లేకుండా నాటి ప్రభుత్వం ప్రవర్తించినందువల్లనే కరువు వచ్చిందని అన్నారు. అవినీతి అక్రమాలు వెలుగు చూడడంతో బిఆర్ఎస్ తప్పించుకునే క్రమంలో కరువు డ్రామాలు ఆడుతోందని అన్నారు. రైతులకు కరువు ఎలా, ఎప్పుడు వస్తుందో తెలియని అమాయకులు కారని అన్నారు. కాంగ్రెస్ విద్యార్థి విభాగం ఎన్ఎస్‌యూఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మెదక్ పార్లమెంట్ స్థాయి ఎన్నికల సన్నాహక సమావేశంలో ఆమె పాల్గొన్నారు. రైతుల పంటలు పండుతున్నాయంటే కారణం గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్మించిన నాగార్జునసాగర్ సాగర్ ప్రాజెక్టుతోనే అన్నారు. రైతులతో పాటు అన్ని వర్గాల ప్రజలను బీఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిందని ఆరోపించారు. గత కేసీఆర్ ప్రభుత్వం వాళ్ల కుటుంబం, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కోసమే పని చేసిందన్నారు. గత ప్రభుత్వం పాలనలో పూర్తిగా విఫలమైందన్నారు. మరోసారి మోసం చేసేందుకు కేసీఆర్ ప్రజల వద్దకు వస్తున్నారని, ఆయన మాటలు నమ్మి మోసపోవద్దన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని అమలుచేసి తీరుతుందన్నారు

# అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ

## -ఘనంగా ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు పెళ్లి రోజు వేడుకలు



**తరంగాలు ప్రతినిధి/వరంగల్**

వర్ధన్నపేట ఎమ్మెల్యే ,విశ్రాంత ఐపిఎస్ అధికారి కేఆర్ నాగరాజు - మల్లేశ్వరి దంపతుల 35వ వివాహ దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా 55 వ డివిజన్ మహిళ నాయకురాలు ఉప్పుల దివ్య వర్ధన్నపేట ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు,మల్లీశ్వరి పేర్లపై ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అతిథి దివ్యాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ ప్రజా సంకేమం కోసం నిరంతరం కృషి చేస్తున్న నాయకుడు కె ఆర్ నాగరాజు అని అన్నారు.ఎమ్మెల్యే దంపతులు ఇలాంటి పెళ్లి రోజులు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని తెలిపారు.

# ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్

## -బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి



**తరంగాలు-హైదరాబాద్,**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలిసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.


# ఎన్నికలయ్యాక బిఆర్ఎస్‌తో రేవంత్ మిలాఖత్

## -బిజెపి ఫ్లోర్ లీడర్ మహేశ్వర్ రెడ్డి





**తరంగాలు/హైదరాబాద్,**

:ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి చేసిన కామెంట్స్ ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. పార్లమెంట్ ఎన్నికల తర్వాత రాష్ట్రంలో రాజకీయ పరిస్థితులు మారబోతున్నాయని అన్నారు. బుధవారం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. 25 మంది కాంగ్రెస్ ఎమ్మెల్యేలతో రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్‌తో చేతులు కలుపుతారంటూ సంచలన కామెంట్స్ చేశారు. బీఆర్ఎస్‌తో కలిసి సొంత దుకాణం పెట్టుకోవటానికి రేవంత్ రెడీగా ఉన్నారంటూ వ్యాఖ్యలు చేశారు.


# డివైడర్‌ను ఢీకొన్న కారు: మహిళ మృతి




**తరంగాలు-నాగర్ కర్నూలు,**

బిజినేపల్లి మండలంలో బుధవారం తెల్లవారుజామున ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. కారు డివైడర్ ను ఢీకొట్టడంతో ఒక మహిళ మృతి చెందగా పలువురు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానిక ఆస్పత్రికి తరలించారు. గాయపడిన వారిలో ఒకరి పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించాయి. భక్తులు శ్రీశైలం నుంచి కర్నాటకకు వెళ్తుండగా ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు.

## ఎమ్మెల్యే సంజయ్‌కు కెసిఆర్ పరామర్శ



**తరంగాలు-జగిత్యాల,**
జగిత్యాల బీఆర్ఎస్ ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌ను బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పరామర్శించారు. ఈ సందర్భంగా సంజయ్ కుటుంబ సభ్యులకు ధైర్యాన్ని ఇచ్చారు. ఎమ్మెల్యే తండ్రి, ప్రముఖ న్యాయవాది హనుమంతరావు(85) ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన సంగతి తెలిసిందే. ఉమ్మడి కరీంనగర్ జిల్లాలో హనుమంతరావు న్యాయవాదిగా పనిచేశారు. ఎంతోమంది పేదలకు న్యాయ సహాయం అందించారు. ఇక కేసీఆర్ వెంట హరీశ్‌రావు, వేముల ప్రశాంత్ రెడ్డితో పాటు పలువురు నాయకులు ఉన్నారు.

## కవిత కేసులో సిబిఐ ఇంటరాగేషన్

**-సవాల్ చేస్తూ కవిత పిటిషన్**
**-26కు వాయిదా వేసిన కోర్టు**



**తరంగాలు-న్యూఢిల్లీ,**
ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో అరెస్ట్ అయి తీహార్ జైలులో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితకు ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా సీబీఐ ఇంటరాగేషన్ చేయడాన్ని కవిత తరపు న్యాయవాదులు తప్పుబట్టారు. సీబీఐ ప్రశ్నించడాన్ని సవాల్ చేస్తూ ఢిల్లీ రౌజ్ అవెన్యూ కోర్టులో కవిత పిటిషన్ దాఖలు చేశారు. దీనిపై బుధవారం కోర్టులో విచారణ జరిగింది. ఈ పిటిషన్‌పై ఈనెల 26న సీబీఐ ప్రత్యేక కోర్టులో విచారణ జరుగనుంది. ఇప్పటికే కోర్టులో వాదనల సందర్భంగా కవితను తీహార్ జైల్లో విచారించామని కోర్టుకు సీబీఐ తెలిపింది. అయితే పిటిషన్‌పై రిప్లై కాపీ ఇవ్వలేదు. దీనిపై రిప్లై ఇవ్వాల్సిన అవసరం లేదని సీబీఐ తెలిపింది. అటు కవిత తరపున రాణా, మోహిత్ రావు వాదనలు వినిపించారు. సీబీఐ తమకు రిప్లై కాపీ ఇవ్వలేదని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలిపారు. సీబీఐ విచారణపై శనివారం సాయంత్రం 5:30 గంటలకు ఆర్డర్ వచ్చిందని తెలిపారు. అయితే కవితను 6వ తేదీన మధ్యాహ్నం 12:30 గంటలకే సీబీఐ విచారించిందని చెప్పారు. ఆర్డర్ రాకుండానే సీబీఐ విచారణ జరిపిందని కవిత తరపు న్యాయవాది కోర్టుకు తెలియజేశారు. ముందుగా విచారించాలంటే మరోసారి అప్లికేషన్ దాఖలు చేయాల్సి ఉంటుందని జడ్జి సూచించారు. దీంతో 26వ తేదీన వాదనలు వినిపించేందుకు సిద్ధంగా ఉన్నామని సీబీఐ చెప్పింది. ఈ క్రమంలో ఈ కేసు తదుపరి విచారణను కోర్టు ఈనెల 26వ తేదీ మధ్యాహ్నం 12:30 గంటలకు వాయిదా వేసింది.

## ముస్లిం సోదర,సోదరీమణులకు రంజాన్ పర్వదిన శుభాకాంక్షలు : దమళ్ళ సత్యం.



**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
ముస్లిం సోదర సోదరీమణులకు అంబేద్కర్ యువజన సంఘం ,,,టి ఎస్ ఎస్ ఏ. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దమళ్ళ సత్యం రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ముస్లిం సోదరులు ఈ పవిత్ర పండుగను కుటుంబ సభ్యులతో కలిసి అనందంగా జరుపుకోవాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు.రంజాన్ మాసంలో ముస్లీం సోదరులు చేసిన కఠిన ఉపవాస దీక్షలను ఈద్-ఉల్-ఫితర్ పండుగతో ముగిస్తారని అన్నారు.ఈ రంజాన్ పండుగ సందర్భంగా ప్రజలందరూ సోదర భావాన్ని కలిగియుండి సుఖసంతోషాలతో,ఆయురారోగ్యాలతో సంతోషంగా గడపాలని కోరారు.

## జిల్లా కలెక్టర్ ప్రియాంక అల జిల్లా ప్రజలకు రంజాన్ పండగ శుభాకాంక్షలు తెలియజేశారు.



**తరంగాలు //భద్రాద్రి ప్రతినిధి //**
రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతూ ఆమె ఒక ప్రకటనలో జారీ చేశారు. నెలవంక రాకతో ప్రారంభమైన రంజాన్ మాసం మళ్లీ నెలవంక దర్శనంతో ముగుస్తుందని చెప్పారు. దాతృత్వ 0, ధార్మిక చింతన కలయిక పవిత్ర రంజాన్ మాసమని ఆమె చెప్పారు. ముస్లింల పవిత్ర గ్రంథం ఖురాన్ అవతరించిన రంజాన్ మాసమును ముస్లింలు ఎంతో పవిత్రంగా భావిస్తారని ఈ పవిత్ర మాసంలో ఉపవాస దీక్షలు , ఆధ్యాత్మిక చింతన , దాన ధర్మాలు చేపడతానన్నారు. ప్రజలందరూ సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని ఆమె ఆకాంక్షించారు.

# హుజూరాబాద్‌లో చెల్లని రూపాయి ఈటల

**-మల్కాజిగిరిలో ఎలా చెల్లుతుంది**
**-ప్రచారంలో పాడి కౌశిక్ రెడ్డి విమర్శలు**



**తరంగాలు/మేడ్చల్ మల్కాజ్‌గిరి,**
ఈటల రాజేందర్ మోసగాడని, తాను సంపాదించుకున్న అక్రమ ఆస్తులను కాపాడుకునేందుకే మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడని బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్ ఉప ఎన్నికల్లో ఈటల రాజేందర్‌ను గెలిపించేందుకు ఆయన వద్ద రేవంత్ రెడ్డి రూ. 25 కోట్లు తీసుకున్నాడని కౌశిక్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. మల్కాజ్‌గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో పాడి కౌశిక్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్న బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ మోసాలు చెప్పేందుకే ఇక్కడకు వచ్చాను. మీ అందరికి ఒక్కటే మాట చెబుతున్నా.. హుజురాబాద్ నియోజకవర్గంలో చెల్లని రూపాయి.. మల్కాజ్‌గిరి నియోజకవర్గంలో ఎలా చెల్లుతుందనేది ఆలోచించండి. 20 ఏండ్లు హుజురాబాద్ ఎమ్మెల్యేగా ఉండి అభివృద్ధి చేయలేదు. హుజురాబాద్ ప్రజలను మోసం చేసిండు.. గజ్వేల్ ప్రజలను మోసం చేసిండు. అన్నం పెట్టిన కేసీఆర్‌ను మోసం చేసిండు. ఇవాళ మల్కాజ్‌గిరిలో మిమ్మల్ని మోసం చేయడానికి వస్తుండు తస్మాత్ జాగ్రత్త అని కౌశిక్ రెడ్డి హెచ్చరించారు.తాను సంపాదించుకున్న అక్రమ సొమ్మును కాపాడుకునేందుకు బీజేపీ అభ్యర్థిగా మల్కాజ్‌గిరిలో పోటీ చేస్తున్నాడు ఈటల రాజేందర్. భూములను కాపాడుకోవాలని వచ్చాడు. దయచేసి ఈ విషయాన్ని మరిచిపోవద్దు అని కౌశిక్ రెడ్డి సూచించారు. ఈటల రాజేందర్ మాట్లాడుతూ.. దేవుడిని మొక్కుతా.. నమ్ముతా.. గుడి కట్టాలని చెబుతున్నారు. 20 ఏండ్లలో ఏ ఒక్కనాడు కూడా బొట్టు పెట్టుకోలేదు రాజేందర్. సిగ్గు లేకుండా ఇవాళ దేవుడి గురించి మాట్లాడుతున్నాడు. ఆయనకు ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. కాంగ్రెస్ అభ్యర్థి సునీతా మహేందర్ రెడ్డికి కూడా ఇంగ్లీష్, హిందీలో మాట్లాడటం రాదు. మరి వీరు పార్లమెంట్‌లో ఏం మాట్లాడుతారు. అదే రాగిడి లక్ష్మారెడ్డికి ఇంగ్లీష్, హిందీలో అద్భుతంగా మాట్లాడుతారు.. పక్కా లోకల్ వ్యక్తి అయిన అతను మీ గొంతుకగా పార్లమెంట్‌లో మాట్లాడుతారు. కాబట్టి ఆలోచించి ఓటు వేయాలని కౌశిక్ రెడ్డి కోరారు. గులాబీ శ్రేణులకు కేసీఆర్, కేటీఆర్ అండగా ఉంటారు. నా చేతులు జోడించి చెబుతున్నాను.. కొట్లాడుదాం. అధైర్య పడొద్దు. రేవంత్ రెడ్డితో ఏం కాదు. రేవంత్ అమ్ముడుపోయే వ్యక్తి. పార్లమెంట్ సభ్యుడిగా ఈ ఐదేండ్లలో ఏనాడైనా ముఖం చూపించాడా..? ఒకసారి ఆలోచించండి. సునీతకు మల్కాజ్‌గిరితో ఏం సంబంధం. బీజేపీతోని కుమ్మక్కై డమ్మీ అభ్యర్థి సునీతను నిలబెట్టి ఈటలను గెలిపించేందుకు రేవంత్ ఎలాన్ చేశారు. సేమ్ హుజురాబాద్ బై ఎలక్షన్స్‌లో ఏం చేసిండో.. మల్కాజ్‌గిరిలో అదే చేయబోతుండు. తస్మాత్ జాగ్రత్త. ఆనాడు నేను కాంగ్రెస్ పార్టీలో ఉన్నాను. ఉప ఎన్నికలో అభ్యర్థిగా నేను ఉండాలి. కానీ ఇదే ఈటలతో రూ. 25 కోట్లు తీసుకొని అమ్ముడు పోయాడు రేవంత్ రెడ్డి. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా ఉంటూ బీజేపీ అభ్యర్థి గెలుస్తాడని చెప్పారు. ఇక లాభం లేదని చెప్పి నేను బీఆర్ఎస్‌లో చేరాను. డమ్మీ అభ్యర్థి బల్మూరి వెంకట్‌ను పోటీలో పెడితే.. 2500 ఓట్లు వచ్చాయి. ఈటల గెలిచాడని గుర్తు చేశారు కౌశిక్ రెడ్డి.

# జగన్‌ను భూస్థాపితం చేస్తేనే పీడవిరగడ

**-రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది**
**-నాకు అనుభవం ఉంది..పవన్‌కు పవర్ ఉంది**
**-మా జెండాలు వేరైనా జఅఎండా ఒక్కటే**
**-చీకటి పాలన అంతం కోం ఓట్లు చీకుండా పొత్తు**
**-తణుకు ఉమ్మడి ప్రచారంలో టిడిపి అధినేత చంద్రబాబు**



**తరంగాలు-తణుకు,**
సీఎం జగన్ పాలనలో ప్రజల అవస్థలు వర్ణనాతీతంగా మారాయని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో వైసీపీని, జగన్‌ని భూస్థాపితం చేసి.. రాష్ట్రంలో చీకట్లను పారదోలుతామని స్పష్టం చేశారు. తణుకులో జనసేన అధినేత పవన్ కళ్యాణ్‌తో కలిసి బాబు ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ..'నాకు అనుభవం ఉంది.. పవన్ కళ్యాణ్ కు పవర్ ఉంది. రాష్ట్రంలో అగ్నికి వాయువు తోడైంది.రాష్ట్రానికి ఇక అన్నీ మంచి రోజులే. రాష్ట్రాన్ని కాపాడుకోవడానికి మూడు పార్టీలు కలిశాయి. జెండాలు వేరైనా.. అజెండా ఒక్కటే. జగన్ ను భూస్థాపితం చేయడమే ప్రధాన లక్ష్యం. చీకటి పాలనను అంతం చేయడానికి ఓట్లు చీలకూడదని చెప్పిన మొదటి వ్యక్తి పవన్ కళ్యాణ్. యువత కన్నెర్ర చేస్తే జగన్ లండన్ కు పారిపోతాడు. జగన్ చేతిలో చిప్ప పట్టుకుని ఎక్కడికి పోతాడో అప్పుడే చెప్పను.. పవన్ కళ్యాణ్, నేను చేసి చూపిస్తాం. 2014 నుంచి 2019వరకు ఏం జరిగిందో అర్థం చేసుకోండి. ఇప్పుడు ఏం జరుగుతుందో తెలుసుకోండి. ఎన్నికల్లో గెలవడానికి జగన్ ముద్దులు పెట్టారు. హగ్గులిచ్చారు. ఇప్పుడు పిడి గుద్దులు కురిపిస్తున్నారు. ఏపీలోని ప్రతి పౌరుడిని అడుగుతున్నా. అభివృద్ధి కావాలా? సంక్షోభం కావాలా.. నిర్ణయించుకోండి.దగా పథకాలు కావాలా, దోపిడి లేని పథకాలు కావాలో మహిళలు ఆలోచించాలి. ఇక్కడ ఉన్న పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి నాగేశ్వరరావు రైతులకు కనీసం గోనెసంచులు ఇవ్వలేని స్థితిలో ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ ÷లుపై మొదటి సంతకం పెడతాం. పేదల ఆస్తులు దొంగిలించిన ఏకైక నాయకుడు జగన్. జగన్ అయిదేళ్ల పాలనలో అప్పులు పెరిగాయి. ఏ ఒక్కరూ బాగుపడలేదన్నారు. ఒక్క జగన్ మాత్రం బాగుపడ్డారు. అధికారం అంటే దోచుకోవడమేనని జగన్ అనుకున్నారు. ఎన్నికలు జరుగుతున్నాయి కాబట్టే నేను, పవన్ కళ్యాణ్ స్వేచ్ఛగా తిరగగలుగుతున్నాం. అయిదేళ్ల పాలనలో మమ్మల్ని ఎన్ని ఇబ్బందులు పెట్టారో అందరికీ తెలుసు. వచ్చేనెల 13వ తేదీన మీరు ఇచ్చే తీర్పుతో తాడేపల్లిలో ఉన్న జగన్ కోట బద్ధలవ్వాలి. ఎన్నికల ముందు ఆయన ఎవరినైనా కలిశాడా. పరదాల చాటునే వెళ్ళారు. జగన్ వస్తున్నాడంటే పారిశ్రామిక వేత్తలు పారిపోతారు. నేను వస్తున్నానంటే, పారిశ్రామిక వేత్తలు తరలివస్తారు' అని బాబు అన్నారు. వాలంటీర్లను ఉద్దేశించి తణుకు సభలో బాబు మాట్లాడారు. 'వాలంటీర్లు కంగారు పడవద్దు.. వాలంటీర్ల వ్యవస్థ కొనసాగుతుంది. రాజీనామాలు చేయవద్దు. మీకు అండగా ఉంటాం.అవసరమయితే పది వేలు కాదు, లక్ష రూపాయలు సంపాదించే మార్గం చూపిస్తా. కారుమూరి రూ.840 కోట్ల టీడీఆర్ బాండ్ల పేరుతో దోచుకున్నారు. తణుకులో జనసేన కార్యకర్తలపై దాడి చేశారు. అదే పవన్ కళ్యాణ్ కన్నెర్ర చేస్తే, ఆయన ఎక్కడ ఉంటారో తెలీదు. ధాన్యం తడిసిపోయిందని రైతులు అంటే వారిని బూతులు తిడతారు. అలాంటి మంత్రికి రైతులు బుద్ధి చెప్పాలి. రానున్న ఎన్నికల్లో కూటమి అభ్యర్థులను బ్రహ్మాండమైన మెజారిటీతో గెలిపించాలి. అప్పుడే రాష్ట్రాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు.

# దేవుడి ఫోటోతో కాదు..

## మోడీ ఫోటోతో రండి

**-కరీంనగర్‌కు ఏం చేశారో వినోద్, బండి చెప్పాలి**
**-అంజన్న ఆశిస్సులతో 17 ఎంపి స్థానాలు మావే**
**-మంత్రి పొన్నం ప్రభాకర్ వెల్లడి**



**తరంగాలు-జగిత్యాల,**
: దేవుడు మీకేనా.. మాకు కాదా.., దేవాలయాలకు ఏం చేశావ్ బండి సంజయ్ అంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రశ్నించారు. రాముడి పేరుతో రాజకీయాలు మానాలని అన్నారు. దేవుడు అందరికీ దేవుడేనని అన్నారు. మంగళ సూత్రాన్ని అమ్ముకున్న నీకు కోట్ల రూపాయల ఆస్తులు ఎక్కడివని నిలదీశారు. కొండగట్టు అంజన్నను లిక్కర్ రాణి మోసం చేసిందని, పెద్ద విగ్రహం పెడతామని శఠగోపం పెట్టిందన్నారు. అందుకే అంజన్న ఆగ్రహించాడని, బీఆర్ఎస్, బీజేపీలవి మోసపూరిత హామీలని మండిపడ్డారు. బీఅర్ఎస్, బీజేపీలవి మోసపు హామీలని పొన్నం ప్రభాకర్ దుయ్యబట్టారు. ఇకపోతే డబుల్ బెడ్రూమ్ ఇల్లు ఉన్నచోట్ల కాంగ్రెస్ ఓట్లు ఆడగదని.. ఇందిరమ్మ ఇండ్లు ఉన్నచోట బీఆర్ఎస్ ఓట్ల అడగవద్దంటూ మంత్రి పొన్నం ప్రభాకర్ సవాల్ విసిరారు. మంత్రి కొండగట్టు అంజన్నను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు పొన్నం. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చింది కాంగ్రెస్ పార్టీ అని.. కాంగ్రెస్ పార్టీ వాగ్దానం ఇస్తే ఎట్టి పరిస్థితుల్లోనైనా పక్కాగా అమలు చేసి తీరుతుందని చెప్పారు. కొండగట్టు అంజన్న ఆశీస్సులతో తెలంగాణలో 17 ఎంపీ స్థానాలు గెలుస్తామని ధీమా వ్యక్తం చేశారు. 10 ఏళ్లలో కేసీఆర్, వినోద్ కుమార్ కరీంనగర్ పార్లమెంటుకు ఏం చేశారో చెప్పాలని మంత్రి పొన్నం డిమాండ్ చేశారు. బండి సంజయ్ మతపరమైన అంశాలు కాకుండా ప్రజలకు ఏం చేశారో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. ఎన్నడూ కారులోంచి కాలు కింద పెట్టని వినోద్ కుమార్... ఇవాళ మార్నింగ్ వాక్ పేరుతో ఓటర్లను ప్రజలను మోసం చేస్తున్నారని పొన్నం విమర్శించారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రావాలని, అప్పుడే పేదల కష్టాలు తీరుతాయని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. కరీంనగర్ పార్లమెంటు స్థానానికి పార్టీ నిర్ణయించిన అభ్యర్థి గెలుపు కోసం అందరం కలిసి కృషి చేస్తామని చెప్పారు. కొండగట్టు అంజన్న సన్నిధి నుండే ఎన్నికల పోరును ప్రారంభిస్తున్నానని తెలిపారు. బండి సంజయ్, వినోద్ కుమార్ లు అబద్దాల ప్రచారం మానుకొని నియోజకవర్గానికి ఏం చేశారో చెప్పాలని హితవు పలికారు.బీజేపీ ఎంపీ బండి సంజయ్ పై తీవ్ర విమర్శలు చేశారు. నరేంద్రమోదీ ఫోటో పెట్టుకుని ఎన్నికలకు వెళ్ళే దమ్ముందా బండి సంజయ్? అంటూ ప్రశ్నించారు.

# కెటిఆర్ పోస్ట్‌కు సమంత కామెంట్

## -వైరల్‌గా మరిన పోస్ట్



**తరంగాలు-హైదరాబాద్,**

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, తెలంగాణ మాజీ మంత్రి కేటీఆర్ సోషల్ మీడియాలో చాలా యాక్టీవ్‌గా ఉంటారు. రాజకీయ పరంగానే కాదు.. సామాజికంగా, అత్యవసరమైన వారి అభ్యర్థనలకు సైతం స్పందిస్తుంటారు. అయితే, తాజాగా కేటీఆర్ ఓ ఇంట్రస్టింగ్ పోస్ట్ చేశారు. ఆ పోస్ట్‌కు సినీ నటి సమంత కామెంట్ చేశారు. దాంతో ఆ పోస్ట్ కాస్తా సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. సమంత కామెంట్‌కు నెటిజన్లు సమాధానాలు ఇస్తున్నారు. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం కోల్పోయిన తరువాత కేటీఆర్.. నిత్యం ప్రజల మధ్యే ఉంటూ వస్తున్నారు. పార్లమెంట్ ఎన్నికలు సైతం ఉండటంతో నిత్యం సభలు, సమావేశాల్లో పాల్గొంటున్నారు. మరోవైపు.. అధికార పక్షం నుంచి వస్తున్న విమర్శలు, ఆరోపణలు, కేసులను ఎదుర్కొంటూ బిజీ బిజీగా గడిపేస్తున్నారు. ఈ క్రమంలో ఇన్‌స్టాగ్రమ్‌లో కేటీఆర్ ఒక ఫోటో షేర్ చేశారు. చుట్టూ జనాల మధ్య తాను చిరునవ్వులు చిందిస్తూ ఉన్న ఫోటోను పోస్ట్ చేశారు కేటీఆర్. ఆ ఫోటోకు క్యాప్షన్ కూడా పెట్టారు. 'జీవితం మిమ్మల్ని ఎలాంటి పరిస్థితుల్లోకి నెట్టినా.. చిరునవ్వుతో ఎదుర్కోవాలి' అంటూ క్యాప్షన్ పెట్టారు. కేటీఆర్ ఫోటోకు ఫస్ట్ కామెంట్ సమంత చేసింది. కేటీఆర్ షేర్ చేసి ఫోటోను లైక్ చేయడమే కాకుండా.. ఆ ఫోటోకు 'నమస్తే' ఎమోజీని కామెంట్‌గా పెట్టింది సమంత. దీంతో ఈ ఫోటో కాస్తా వైరల్ అయ్యింది. సమంత కామెంట్‌పై నెటిజన్లు రకరకాల కమెంట్స్, అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు.

# కంటోన్మెంట్ అసెంబ్లీ బిఆర్ఎస్ అభ్యర్థిగా గైని నందిత

## లాస్య సోదరికే టిక్కెట్ ఖరారు చేసిన కెసిఆర్



**తరంగాలు-హైదరాబాద్,**

సికింద్రాబాద్ కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి బిఆర్ఎస్ అభ్యర్థిని ప్రకటించింది. తమ పార్టీ నుంచి దివంగత సాయన్న మరో కూతురు నందితను ప్రకటించింది. ఇప్పటికే ప్రధాన పార్టీలు అభ్యర్థులను ప్రకటించాయి. ముందుగా కాంగ్రెస్ పార్టీ తమ అభ్యర్థిని ప్రకటించింది. శ్రీ గణేశ్ పేరును కాంగ్రెస్ పార్టీ ఖరారు చేసింది. శ్రీ గణేశ్ ఇటీవల బీజేపీకి రాజీనామా చేసి కాంగ్రెస్ పార్టీలో చేరిన సంగతి తెలిసిందే. బీజేపీ తమ అభ్యర్థిని ప్రకటించాల్సి ఉంది. విపక్ష బీఆర్ఎస్ పార్టీ తమ అభ్యర్థి పేరును బుధవారం నాడు ఖరారు చేసింది. దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత సోదరి గైని నివేదితకు పార్టీ టికెట్ ఇచ్చింది. పార్టీ అధినేత కేసీఆర్ బుధవారం నాడు అధికారికంగా వెల్లడించారు. నివేదిత అభ్యర్థిత్వానికి సంబంధించి స్థానిక నేతలు, పార్టీ ముఖ్య నేతలతో కేసీఆర్ చర్చించి నిర్ణయం తీసుకున్నారు. కంటోన్మెంట్ సిట్టింగ్ ఎమ్మెల్యే లాస్య నందిత ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయిన సంగతి తెలిసిందే. ఆమె మృతితో కంటోన్మెంట్ అసెంబ్లీ నియోజకవర్గానికి ఎన్నికల సంఘం షెడ్యూల్ విడుదల చేసింది. లోక్ సభ ఎన్నికలతోపాటు మే 13వ తేదీన కంటోన్మెంట్ అసెంబ్లీకి ఉప ఎన్నిక జరగనుంది. గత ఏడాది కంటోన్మెంట్ ఎమ్మెల్యే సాయన్న అనారోగ్యంతో చనిపోయారు. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో అతని పెద్ద కూతురు లాస్య నందితకు బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఇచ్చింది. ఆ ఎన్నికల్లో సెంటిమెంట్ వర్కవుట్ అయ్యింది. లాస్య నందిత విజయం సాధించారు. ఆ తర్వాత జరిగిన రోడ్డు ప్రమాదంలో చనిపోయారు. ఉప ఎన్నిక అనివార్యం కావడంతో మరోసారి సాయన్న కుటుంబానికి బీఆర్ఎస్ పార్టీ టికెట్ ఖరారు చేసింది.

# సంక్షేమంపై చర్చకు సిద్ధమా

## -మంగళగిరి ప్రచారంలో నారా లోకేశ్ సవాల్

**తరంగాలు-అమరావతి**



రాష్ట్రంలో సంక్షేమంపై చర్చకు తాము రెడీ అని .. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ సవాల్ విసిరారు. రాష్ట్రంలో సంక్షేమంపై చర్చకు తాము రెడీ అని.. సీఎం జగన్ సిద్ధమా? అని సవాల్ చేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం ఆయన మంగళగిరిలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా లోకేష్ మాట్లాడుతూ.. అడ్డగోలుగా అబద్దాలు చెప్పడంలో జగన్ పీహెచ్‌డీ చేశారని అన్నారు. అదే చంద్రబాబు అధికారంలోకి వస్తే పెట్టుబడులు వస్తాయన్నారు... జగన్ మళ్లీ వస్తే దాడులు తప్పవని వ్యాఖ్యానించారు. సంక్షేమం పేరుతో పేదల అకౌంట్లలో రూ.10 వేసి వంద లాగేయడం జగన్‌కు వెన్నతో పెట్టిన విద్య అని నారా లోకేష్ విమర్శించారు. ఐదేళ్లలో తొమ్మిది సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచిన జగన్, కరెంటు బిల్లులు ఎక్కువ వచ్చాయనే సాకుతో సంక్షేమ పథకాలను కట్ చేస్తున్నారని ఆరోపించారు. ఎవరి హయాంలో ఎక్కువ సంక్షేమం జరిగిందో చర్చించడానికి మేము రెడీ అని.,. జగన్ సిద్ధమా? అంటూ లోకేష్ మరోసారి సవాల్ విసిరారు.

# పతంజలిలో క్షమాపణలు తిరస్కారం

## -చర్యలకు సిద్ధంగా ఉండండి
## -ఘాటుగా హెచ్చరించిన సుప్రీం ధర్మాసనం

**తరంగాలు-న్యూఢిల్లీ,**

తప్పుదోవ పట్టించే ప్రకటనల కేసులో పతంజలి రెండోసారి క్షమాపణలు చెప్పడాన్ని సుప్రీంకోర్టు తిరస్కరించింది, బాబా రామ్‌దేవ్, ఆచార్య బాలకృష్ణ దాఖలు చేసిన అఫిడవిట్ ను బుధవారం సుప్రీంకోర్టు కొట్టివేసింది. బాబా రామ్‌దేవ్ కోర్టు ధిక్కార చర్యలను తేలికగా తీసుకుంటు న్నారని సుప్రీంకోర్టు పేర్కొంది. తమ ఆదేశాలను పదేపదే ఉద్దేశపూర్వకంగా ఉల్లంఘించినందకు క్షమాపణ సరిపోదని.. కోర్టు ధిక్కరణ చర్యలకు సిద్ధంగా ఉండండని హిమా కోహ్లీ, అహ్సనుద్దీన్ అమానుల్లాలతో కూడినధర్మాసనం హెచ్చరించింది. వారి క్షమాపణలను అంగీకరించబోమని, చర్యలకు సిద్ధంగా ఉండాలని హెచ్చరించింది. వారివురు సమర్పించిన ప్రమాణ పత్రాలను జస్టిస్ హిమా కోహ్లీ, జస్టిస్ అహసనుద్దీన్ అమానుల్లా నేతృత్వంలోని ధర్మాసనం తిరస్కరించింది. ఈ కేసులో తాము ఉదారంగా వ్యవరించలేమంటూ స్పష్టంచేసింది. పతంజలి ధిక్కరణ కేసులో బుధవారం విచారణ సందర్భంగా న్యాయమూర్తులు మరికొన్ని కీలక వ్యాఖ్యలు చేశారు. మీరు కోర్టు పట్ల ఏ విధంగా అయితే అలక్ష్యంగా వ్యవహరించారో.. అలానే మీ క్షమాపణ పట్ల మేమెందుకు వ్యవహరించకూడదు? మీ క్షమాపణ మీద మాకు నమ్మకం లేదు. దాన్ని తిరస్కరిస్తున్నాం అని ధర్మాసనం పేర్కొంది. తమకు క్షమాపణలు చెప్పడానికి ముందే వారు తమ అఫిడవిట్లనను మీడియాకు పంపారు. నిన్న రాత్రి



7.30 గంటల వరకు అవి మాకు అప్‌లోడ్ అవ్వలేదు. దీనిబట్టి ప్రచారం కోరుకుంటున్నారని అర్థం అవుతోందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఇది కేవలం ఒక ఎఫ్ఎంసీజీ కంపెనీకి సంబంధించిన వ్యవహారం కాదని, న్యాయస్థానం ఆదేశాలను ఉల్లంఘిస్తే ఏం జరుగుతుందనే విషయం సమాజంలోకి వెళ్లాల్సిన అవసరం ఉందని పేర్కొంది. తప్పుదోవ పట్టించే ప్రకటనల విషయంలో చర్యలు తీసుకోనందుకు ఉత్తరాఖండ్ లైసెన్సింగ్ అథారిటీని సైతం మందలించింది. పదే పదే ఉల్లంఘనలు జరుగుతున్నా హెచ్చరించి విడిచిపెట్టడం తప్ప అధికారులు చర్యలు తీసుకోకుండా ఎందుకు మిన్నకుండిపోయారని ప్రశ్నించింది. లైసెన్సింగ్ అథారిటీలో ఉన్న ముగ్గురు అధికారులను ఇప్పుడే సస్పెండ్ చేయాలని ధర్మాసనం పేర్కొంది. పతంజలి తరపు సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ ధర్మాసనం ముందు మాట్లాడుతూ.. జీవితంలో మనుషులు తప్పులు చేస్తుంటారు. అయితే, అటువంటి కేసుల్లో వ్యక్తులు బాధపడాల్సిన అవసరం ఉందని అన్నారు. దీనికి ప్రతిస్పందించిన అత్యున్నత న్యాయస్థానం న్యాయవాదిని మందలించింది. మేం అంధులు కాదు.. ఈ విషయంలో ఉదారంగా వ్యవహరించాలనుకోవడం లేదు అని ధర్మాసనం బదులిచ్చింది. పతంజలి డయాబెటిస్, ఆస్తమా వంటి వ్యాధులను ఆయుర్వేదిక్ మందులు, యోగాతో పూర్తిగా నయం చేస్తుందని అడ్వటైజింగ్ చేయడాన్ని ఇండియన్ మెడికల్ కౌన్సిల్ తప్పుబట్టింది. రామ్ దేవ్ బాబా మెడిసిన్ వాడకంపై వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నారని కోర్టుకు ఫిర్యాదు చేసింది. రామ్‌దేవ్‌పై భారత శిక్షాస్మృతి లోని 188, 269, 504 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.గతంలో కోవిడ్ -19 వ్యాక్సినేషన్‌కు వ్యతిరేకంగా పతంజలి వ్యవస్థాపకులు రామ్ దేవ్ బాబా క్యాంపెయిన్ నిర్వహించిందని ఆరోపిస్తూ సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. పతంజలి ఆయుర్వేదిక్ వ్యాధుల్ని వెంటనే, పూర్తిగా నయం చేస్తుందని చేసిన యాడ్స్ పై సుప్రీం కోర్టు సీరియస్ అయింది. ఇలాంటి ఫాల్స్ ఇన్ఫర్మేషన్ తో యాడ్స్ పబ్లిసిటీ చేసినందుకు పతంజలిపై చర్యలు తీసుకుంటాయని సుప్రీంకోర్టు హెచ్చరించింది.

# కెసిఆర్ కాలు బయటపెట్టగానే

## కాంగ్రెస్‌లో గుబులు

### -కాళేశ్వరంపై అబద్దాలతో కాలక్షేపం
### -సిఎం రేవంత్‌పై ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శలు

**తరంగాలు-సూర్యాపేట,**

బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఎండిన పొలాలను పరిశీలించేందుకు ఒక్క రోజు బయటకు వస్తేనే కాంగ్రెస్ నాయకుల లాగులు తడిసిపోయాయని సూర్యాపేట ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి విమర్శించారు. కేసీఆర్‌కు ఎక్కడ ఆదరణ వస్తుందోననే భయంతో కాళేశ్వరంపై కాంగ్రెస్ నేతలు అబద్దాలు ప్రచారం చేస్తున్నారు. నేతలు ఒకర్ని మించి ఒకరు అవాకులు చవాకులు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఖబడ్దార్.. కేసీఆర్ జోలికి వస్తే బొంద పెడుతాం. కేసీఆర్‌ను ఒక్క మాట అన్న సహించేది లేదని ఎమ్మెల్యే హెచ్చరించారు. సూర్యాపేటలో నిర్వహించిన నల్లగొండ పార్లమెంట్ సన్నాహక సమావేశంలో ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. రేవంత్ రెడ్డికి పాలన చేయడం చేతకాక.. అక్రమ కేసులతో ప్రతిపక్షాలను వేధింపులకు గురి చేస్తున్నారు. సాగర్ డెడ్ స్టోరేజ్‌లో కూడా ఆయకట్టుకు కేసీఆర్ నీళ్లు ఇచ్చి పంటలను కాపాడిన ఘనత కేసీఆర్‌ది అని తెలిపారు. ఇప్పుడేమో వ్యతిరేక మీడియా కేసీఆర్‌పై విషం చిమ్ముతున్నది. కాళేశ్వరంలో మూడు పిల్లర్లు కుంగితే కేసీఆర్ తప్పు ఎలా




అవుతుంది..? ఇప్పటికీ కూడా కాళేశ్వరం ప్రాజెక్టులో నీళు లిఫ్ట్ చేసి సాగుకు అందించొచ్చు. కేసీఆర్ సూర్యాపేటలో ఎండిపోయిన పంటలను పరిశీలించగానే, కాంగ్రెస్ నేతల లాగులు తడిసిపోయాయి. వెంటనే కాళేశ్వరం బాహుబలి మోటార్లు అన్ చేసి నీళ్లు ఇచ్చారని జగదీశ్ రెడ్డి గుర్తు చేశారు. రుణమాఫీ చేయకుండా అన్నదాతలను నట్టేట ముంచారని మండిపడ్డారు. ఇందుకేనా మీకు ప్రజలు ఓట్లు వేసింది.. పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని తరిమికొట్టాలి. కాంగ్రెస్ వాళ్లకు అహంకారం, అధికార మదం ఎక్కువ అయింది. కేసీఆరే లేకుంటే తెలంగాణ వచ్చేదా..? కేసీఆర్ వల్లనే కాంగ్రెస్ వాళ్లకు పదవులు వచ్చాయి. కాంగ్రెస్ చేతకాని తనం వల్లనే నాగార్జున సాగర్ డ్యామ్ కేంద్రం పరిధిలోకి వెళ్ళింది. కేసీఆర్ కన్నెర్ర జేస్తే అప్పటికప్పుడు అసెంబ్లీలో తీర్మానం పెట్టారని జగదీశ్ రెడ్డి తెలిపారు.

# కేజ్రీవాల్ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు

**తరంగాలు-న్యూఢిల్లీ,:**

మద్యం కుంభకోణానికి సంబంధించిన మనీలాండరింగ్ కేసులో అరెస్ట్ అయిన ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్‌కు తాజాగా మరో ఎదురుదెబ్బ తగిలింది. జ్యుడీషియల్ కస్టడీలో ఉన్న సమయంలో తన లాయర్లను కలిసేందుకు అదనపు సమయం ఇవ్వాలని కోరుతూ ఢిల్లీ ముఖ్యమంత్రి చేసిన విజ్ఞప్తిని ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టు బుధవారం కొట్టివేసింది. ప్రస్తుతం తీహార్ జైల్లో ఉన్న కేజ్రీవాల్‌కు వారానికి రెండుసార్లు మాత్రమే తన లాయర్లను కలవడానికి అనుమతి ఉంది. అయితే.. వారానికి ఐదుసార్లు కలిసేలా అనుమతి ఇవ్వాలని ఆయన కోర్టుని కోరారు. ఆ విజ్ఞప్తిని న్యాయస్థానం రిజెక్ట్ చేయడంతో.. ఇంతకుముందులా వారానికి రెండుసార్లు మాత్రమే లాయర్లను కలవడానికి వీలుంటుంది.

మరోవైపు.. తన అరెస్ట్, రిమాండ్‌ని సవాల్ చేస్తూ ఢిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన కేజ్రీవాల్‌కు నిరాశే ఎదురైంది. అరెస్టు, రిమాండ్ చట్టవిరుద్ధం కాదని.. మనీలాండరింగ్‌పై ఈడీ తగిన ఆధారాలు చూపించిందని.. గోవా ఎన్నికలకు డబ్బు ఇచ్చినట్లు




అప్రూవర్ చెప్పారని హైకోర్టు స్పష్టం చేసింది. తమ ముందు ఉంచిన ఫైల్స్, మెటీరియల్‌ని బట్టి చూస్తే.. 'మాండేట్ ఆఫ్ లా'ను ఇఆ అనుసరించిందని స్పష్టమవుతుందని తెలిపింది. ముఖ్యమంత్రికి ఒక న్యాయం, సామాన్యులకు మరో న్యాయం ఉండదని జస్టిస్ స్వర్ణకాంత శర్మతో కూడిన ధర్మాసనం తేల్చి చెప్పింది. దీంతో.. కేజ్రీవాల్ సుప్రీంకోర్టుని ఆశ్రయించారు. ఈమేరకు.. సుప్రీంలో పిటిషన్ దాఖలు చేసినట్లు కేజ్రీవాల్ తరఫు న్యాయవాది వివేక్ జైన్ తెలిపారు. తన అరెస్ట్‌పై హైకోర్టు చేసిన వ్యాఖ్యలె కూడా ఆ పిటిషన్‌లో అభ్యంతరం వ్యక్తం చేసినట్లు తెలిసింది. ఇదిలావుండగా.. కేజ్రీవాల్ ఆరెస్ట్‌పై ఆమ్ ఆద్మీ పార్టీ నేతలు తీవ్రస్థాయిలో మండిపడుతున్నారు. తమ నేతని ఎదుర్కొనే ధైర్యం లేకే ఇలా అరెస్ట్ చేయించారంటూ ఆ పార్టీ నేతలు వ్యాఖ్యానించారు. తాజాగా ఆప్ ఎంపీ సంజయ్ సింగ్ మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వం ఢిల్లీ ముఖ్యమంత్రిని జైల్లో ఉంచాలని కోరుకుంటోంది. రెండు రోజుల క్రితం కేజ్రీవాల్ తన లాయర్‌ని కలిశారు. అప్పుడు ఆయన ఓ సందేశం ఇచ్చారు. ఎమ్మెల్యేలంతా తమ ప్రాంతాలకు వెళ్లి, ప్రజల సమస్యలను వినాలని ఆదేశించారు. దీని ఆధారంగా.. కేజ్రీవాల్‌కు వ్యతిరేకంగా విచారణ జరిపిస్తున్నారు. కుటుంబ సభ్యులు, న్యాయవాదుల్ని కలవకుండా అడ్డుకుంటామని బెదిరింపులకు పాల్పడుతున్నారని చెప్పుకొచ్చారు.

తరంగాలు
Tharangalu Daily News Paper

# జాన్వీ కపూర్ మెడలో నక్లెస్..

## దానిపై ఆమె భాయ్‌ఫ్రెండ్ పేరు !



న్యూఢిల్లీ: బాలీవుడ్ నటి జాన్వీ కపూర్ ముంబైలో జరిగిన మైదాన్ ఫిల్మ్ స్క్రీనింగ్‌కు హాజరైంది. ఆ చిత్రాన్ని జాన్వీ తండ్రి బోనీ కపూర్ ప్రొడ్యూస్ చేశారు. ఆ స్క్రీనింగ్ ఈవెంట్‌కు వైట్ పాంట్‌సూట్‌లో వచ్చిన జాన్వీ చాలా స్పెషల్‌గా కనిపించింది. ధగధగలాడే నక్లెస్‌ను ఆమె ధరించింది. అయితే ఆ హారంపై భాయ్‌ఫ్రెండ్ షీకూ పేరు రాసి ఉన్నట్లు గుర్తించారు. జాన్వీ భాయ్‌ఫ్రెండ్ శిఖర్ పహరియా ముద్దు పేరు షీకూ. ఇటీవల కరణ్ జోహార్‌తో జరిగిన కాఫీ విత్ కరణ్ 8 షోలో షీకూ గురించి జాన్వీ చెప్పింది. స్పీడ్ డయల్ లిస్టులో ఉన్న ముగ్గురు పేర్లు చెప్పాలని కోరగా, షీకూ పేరును జాన్వీ చెప్పింది. శిఖర్ పహరియాతో ఉన్న రిలేషన్ గురించి కరణ్ జోహార్ తన ఛాట్ షోలో అడిగాడు. మీ ప్రేమ వ్యవహారం చాలా ఇంట్రెస్టింగ్‌గా ఉందని, తొలుత శిఖర్‌తో డేటింగ్ చేశారని, ఆ తర్వాత మరొకరితో డేటింగ్ చేశారని, మళ్లీ ఇప్పుడు శిఖర్‌తో డేటింగ్ చేస్తున్నారని, ఇది నిజమా లేక అబద్ధమా అని జాన్వీని కరణ్ అడిగాడు. , దాని జాన్వీ బదులిస్తూ.. నాదాన్ పరిందే ఘర్ ఆజా సాంగ్‌ను తన కోసం షీకూ పాడి వినిపించేవాడని ఆమె అన్నారు. శిఖర్ తనకు ముందు నుంచి ఫ్రెండ్‌గా ఉన్నాడని, తన నుంచి అతను ఏదో ఆశిస్తున్నాడని అనుకోవడం లేదని, ఎటువంటి స్వార్థం లేకుండా అతను తనతో ఉన్నట్లు జాన్వీ చెప్పింది.



# త్వరలోనే సలార్-2 షూటింగ్

ప్రభాస్ హీరోగా ప్రశాంత్ నీల్ దర్శకత్వంలో వచ్చిన యాక్షన్ థ్రిల్లర్ 'సలార్ పార్ట్-1: సీజ్ ఫైర్' గతేడాదిలో ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకొని కలెక్షన్ల వర్షం కురిపించింది. దేవాగా ప్రభాస్, వరద రాజమన్నార్‌గా పృథ్వీరాజ్ సుకుమారన్ ఆకట్టుకున్నారు. దీని రెండో భాగం ఎప్పుడొస్తుందా అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. తాజాగా ఈ విషయంపై నటుడు పృథ్వీరాజ్ సుకుమారన్ అప్‌డేట్ ఇచ్చారు. మరికొన్ని రోజుల్లో దీని షూటింగ్ ప్రారంభం కానుంది. ప్రశాంత్ నీల్ చాలా జాగ్రత్తగా ప్లాన్ చేస్తున్నారు. 'సలార్2' కచ్చితంగా 2025లో విడుదలవుతుంది. తేదీ మాత్రం దర్శకనిర్మాతల నిర్ణయంపై ఆధారపడి ఉంది. దీనికి సంబంధించిన కొన్ని సీక్వెన్స్‌లను పూర్తి చేయడానికి నేను 'ఎల్2: ఎంపురాన్' నుంచి కొన్ని రోజులు బ్రేక్ తీసుకోవాలి' అని చెప్పారు. ఇటీవల నటుడు బాబీసింహా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ సలార్ పార్ట్2 కథ సిద్ధంగా ఉందని.. ఏప్రిల్‌లో చిత్రీకరణను ప్రారంభించాలని భావిస్తున్నట్లు చెప్పిన విషయం తెలిసిందే. దీంతో త్వరలోనే ఈ ప్రాజెక్ట్ సెట్స్‌పైకి వెళ్తుందని అభిమానులు భావిస్తున్నారు. పార్ట్ 2ను 'శౌర్యాంగ పర్వం' పేరుతో తెరకెక్కించనున్నారు. ఎన్నో ప్రశ్నలతో మొదటి భాగాన్ని ముగించిన ప్రశాంత్ నీల్.. రెండో పార్ట్‌లో వాటికి ఎలాంటి సమాధానాలు చెప్పనున్నారు. ప్రభాస్ ప్రస్తుతం 'కల్కి 2898 ఏడీ'లో నటిస్తున్నారు. దీని చిత్రీకరణ తుది భాగానికి చేరుకుంది. భారీ అంచనాల మధ్య ఈ చిత్రం వేసవి కానుకగా మే 9న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. దీంతోపాటు మారుతి దర్శకత్వంలో 'రాజా సాబ్' లోనూ ప్రభాస్ నటిస్తున్నారు. రొమాంటిక్ హారర్ కామెడీ నేపథ్యంలో ఇది తెరకెక్కుతోంది. హను రాఘవపూడితో ఓ సినిమా లైనప్‌లో ఉంది.




# ఓటిటిలోకి వచ్చేస్తున్న గోపీచంద్ భీమా

టాలీవుడ్ మాచో స్టార్ గోపీచంద్ ప్రధాన పాత్రలో వచ్చిన తాజా చిత్రం 'భీమా'. యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా వచ్చిన ఈ సినిమాకు కన్నడ దర్శకుడు ఏ హర్ష దర్శకత్వం వహించగా.. ప్రియా భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా నటించారు. ఈ చిత్రం మహా శివరాత్రి కానుకగా మార్చి 8న ప్రేక్షకుల ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద యావరేజ్‌గా నిలిచింది. అయితే ఈ సినిమా తాజాగా ఓటీటీ లాక్ చేసుకుంది. ప్రముఖ ఓటీటీ వేదిక డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ఏప్రిల్ 25 నుంచి ఈ సినిమా తెలుగుతో పాటు తమిళం, మలయాళం, హిందీ, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కానున్నట్లు మేకర్స్ ప్రకటించారు. శ్రీసత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కేకే రాధామోహన్ ఈ సినిమాను నిర్మించగా.. 'సలార్' ఫేమ్ రవి బస్రూర్ సంగీతం అందించాడు. ప్రియాంక భవానీ శంకర్, మాళవిక శర్మ హీరోయిన్లుగా అలరించిన ఇందులో వెన్నెల కిషోర్, రఘుబాబు, నాజర్, నరేష్ కీలకపాత్రల్లో నటించారు.

# పెళ్లి గురించి ప్రచారం అక్కర్లేదనుకున్నాం :తాప్సీ

నటి తాప్సీఇటీవలే వివాహబంధంలోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని సీక్రెట్‌గా ఉంచడంపై ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో మాట్లాడారు. అది పూర్తిగా వ్యక్తిగత వ్యవహారమన్నారు. 'నా వివాహానికి సంబంధించిన విషయాలను వెల్లడించి అందరిలో ఆసక్తి పెంచాలని అనుకోవడం లేదు. దాని గురించి అందరూ చర్చించుకోవడం నాకు ఇష్టం లేదు. అందుకే బయటకు చెప్పలేదు. ఇది నా అభిప్రాయం మాత్రమే. ఈ విషయంలో నా భర్తకు మరో అభిప్రాయం ఉండొచ్చు. అందుకే మేము దీని గురించి మీడియా, సోషల్ మీడియాలో చెప్పలేదు. పెళ్లి చేసుకున్న సంగతిని ఎప్పటికీ రహస్యంగా ఉంచాలనే ఉద్దేశం మాకు లేదు. నా సన్నిహితులు, కుటుంబసభ్యులు మొదటి నుంచి దీనిలో భాగమయ్యారు. వాళ్లకు అన్నీ తెలుసు. వాళ్ల అంగీకారంతోనే చేసుకున్నాం. పెళ్లి అనేది జీవితంలో ఒకేసారి జరుగుతుంది. దాన్ని ఆనందంగా చేసుకోవాలని నిర్ణయించుకున్నా. ఆర్భాటాలకు చోటివ్వకుండా కొందరి సమక్షంలో ఒక్కటయ్యాం. నా పెళ్లి ఫొటోలు, వీడియోలను కూడా పంచుకోవడానికి ప్రస్తుతం సిద్ధంగా లేను. భవిష్యత్తులో అందరికీ షేర్ చేయాలనుకుంటే అప్పుడు పోస్ట్ చేస్తాను' అని చెప్పారు. మార్చి 23న ఉదయ్‌పూర్‌లో తాప్సీ-మథియాస్ బో వివాహం జరిగింది. ఇటీవల వీరి పెళ్లి వీడియో లీకవ్వగా అది వైరల్‌గా మారింది



# స్పీడ్ పెంచిన శర్వానంద్



రెండేండ్లుగా సైలెంట్ గా ఉన్న యువ హీరో శర్వానంద్ సినిమాల వేగం పెంచారు. ఏకంగా నాలుగైదుచిత్రాలు లైన్‌లో పెట్టాడు. తాజాగా అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. చివరగా 2022లో ఒకే ఒక జీవితం సినిమాలో కనిపించిన ఆయన ఇప్పటివరకు మరే సినిమాలోనూ కనిపించలేదు. ఈ చిత్రం తర్వాత పెళ్లి చేసుకుని ఓ ఇంటివాడైన శర్వా తాజాగా తండ్రిగా ప్రమోషన్ కూడా పొందిన సంగతి తెలిసిందే. ఇప్పటికే మనమే అనే చిత్రం షూటింగ్ లో శర్వా బిజీగా ఉండగా.. ఈ చిత్రం నుంచి ఇటీవల విడుదల చేసిన పాట మంచి వ్యూస్ దక్కించుకుంది. తాజాగా తన జన్మదినం సందర్భంగా , 37 మరో రెండు చిత్రాలను ప్రకటించారు. ఇప్పుడు అదే కోవలో మరో కొత్త చిత్రాన్నికి గ్రాన్ సిగ్నల్ ఇచ్చినట్లు సమాచారం. గతంలో రానాతో ఘాజీ , వరుణ్ తేజ్‌తో అంతరిక్షం , విద్యుత్ జమ్వాల్ అనే బాలీవుడ్ చిత్రం రూపొందించిన యువ దర్శకుడు సంకల్ప్ రెడ్డి తాజాగా చాలా గ్యాప్ తర్వాత మరో సినిమా రూపొందించడానికి సిద్ధమైనట్లు తెలుస్తోంది.సంకల్ప్ చెప్పిన కథ నచ్చడంతో శర్వానంద్ ఓకే చెప్పాడని ..ఈ చిత్రం పాన్ ఇండియా రేంజ్‌లో తెరకెకక్కున్నట్లు, ఈ యేడాది చివరలో సెట్స్ పైకి రానునన్నట్లు సోషల్ మీడియాలో వార్తలు హల్‌చల్ చేస్తున్నాయి.